

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


చిత్తూరు తిరుపతి

బుధవారం 27 ఆగస్టు 2025




## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వరుని భక్తులకు, ప్రజానీకానికి టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు మంగళవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పాలక మండలి సభ్యులు జి. భానుప్రకాశ్ రెడ్డి, పనబాక లక్ష్మి, అలాగే టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ దివాకర్ రెడ్డి కూడా వినాయక చవితి శుభాకాంక్షలు అందించారు.
















# పార్టీ కోసం శ్రమించిన వారందరికీ అవకాశాలు

**మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే అధిష్ఠానం నిర్ణయాలు**
**పదవుల్లో సామాజిక సమతుల్యత తప్పనిసరి**
**ఆర్అండ్‌బి మంత్రి, లోకసభ తెదేపా అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు బీసీ జనార్ధన్ రెడ్డి**
**చిత్తూరు తెదేపా పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో వినతులు స్వీకరించిన త్రీమెన్ కమిటీ సభ్యులు**



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పార్టీని ముందుకు తీసుకొచ్చారు. కార్యకర్తలు, నాయకుల కష్టం తోడు.. రాష్ట్ర ప్రజల బ్రహ్మరదం పట్టడంతో 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించింది. ఈ విజయాన్ని శాశ్వతం చేసుకునేలా.. తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండేలా పార్టీని సంస్థాగతంగా బలంగా తయారు చేయాలనే లక్ష్యంతో పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని అధిష్ఠానం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని ఆర్ అండ్ బి మంత్రి, జిల్లా అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు. సోమవారం చిత్తూరులోని భాస్కర హోటల్లో చిత్తూరు తెదేపా పార్లమెంటరీ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించి నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి నివాళులర్పించి సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... 44 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కలిగిన తెలుగుదేశం పార్టీ.. దేశంలో ఏ పార్టీకి లేనంతగా పటిష్టమైన సంస్థాగత కమిటీలు ఉన్నాయని, వీటిని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు సమాయత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా పార్టీ కమిటీతో పాటు, ఇతర అనుబంధ కమిటీలు ఎన్నికలు స్వచ్ఛతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయన్నారు. ఎన్నికల్లో కష్టపడ్డ వారందరికీ పదవుల ఆశించే హక్కు ఉందని.. అయితే సామాజిక సమీకరణలు, సర్దుబాట్లు, అన్ని కులాల వారికి సమాన ప్రాతినిధ్యం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. అధిష్ఠానం నిర్ణయం ప్రకారం అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా ఎన్నికల కమిటీ పరిశీలకులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావులు మాట్లాడారు. సంస్థాగత ఎన్నికల్లో కార్యకర్తలు ఇచ్చిన అభిప్రాయాలు అధిష్ఠానం ముందు ఉంచుతామన్నారు. సంస్థాగత ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించడంతో పాటు.. కార్యకర్తలు, నాయకులకు పూర్తి స్వేచ్ఛని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలన్నారు. ఇందుకోసం స్థానిక నాయకత్వం, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ పార్టీ కోసం నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళీమోహన్ మాట్లాడారు. సమావేశంలో భాగంగా జిల్లా అధ్యక్ష కమిటీ, ఇతర అనుబంధ కమిటీలకు సంబంధించి పదవుల కోసం ఆశావహుల నుంచి వినతుల స్వీకరించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు సి ఆర్ రాజన్, డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మేయర్ ఎస్ అముద, నాయకులు బిఎన్ రాజసింహులు, సురేంద్ర కుమార్, చంద్ర ప్రకాష్, ఎ.ఎస్.మనోహర్, గౌరినేని శ్రీనివాసులు, కోదండరాం యాదవ్, సప్తగిరి ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాది దగా డీఎస్సీ.. కూటమి ప్రభుత్వానిది మెగా డీఎస్సీ

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగ యువ తకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో.. కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీని విజయవంతంగా నిర్వ హించినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఎమ్మెల్యే మంగళవారం చిత్తూరులో విలేకరులతో మాట్లాడు తూ... నాడు ఐదేళ్ల వైకాపా పాలనలో నిరుద్యోగులు పూర్తిగా దగాపడ్డారని, దగా డిఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహణను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14ఏళ్లు ముఖ్యమంత్రి హోదాలో 13 డీఎస్సీలు నిర్వహించి 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి చరిత్ర సృష్టించారని చెప్పారు. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో మేజారిటీ ఉపాధ్యాయులు తెదేపా ప్రభుత్వ హయాంలోనే ఉద్యోగాలు పొందారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే నిర్ణయాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు.

## పీజీ అడ్మిషన్ల పరిస్థితి ఏంటి.?

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తరగతులు ప్రారంభమై నెలలు గడుపుతున్న ఇంతవరకు పీజీసెట్-2025 అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదు. పిజి అడ్మిషన్లపై విద్యార్థులు ఆగ్రహంతో మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తోందని, ఇందులో భాగంగానే పీజీ అడ్మిషన్లపై దృష్టి సారించ లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి పీజీ సెట్ పరీక్షలను ప్రస్తుతం ఆయా వర్సిటీ పరిధిలో అర్హత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయోమయ నిర్ణ యాలతో జిల్లాలోని ఎస్వీయూ, పద్మావతి, ద్రవిడ యూనివర్సిటీల్లో ఈ ఏడాది కనీసం 50 శాతం ప్రవేశాలు జరిగే పరిస్థితి దాటదని పలువురు విద్యార్థులు వాపోతున్నారు.

## డేటా అనలిటిక్స్ ప్రాధాన్యంపై సదస్సు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ, గణితశాస్త్రం, గణితశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్లకు డేటా అనలిటిక్స్ ప్రాధాన్యం అంశంపై మంగళవారం ఒకరోజు సదస్సు సావేరి సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ బీన్, సోషల్ సైన్సెస్ స్కూల్ ప్రొఫెసర్ కె అనురాధ హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్య వక్తగా అమెరికాకు చెందిన గణాంకవేత్త డా.వెంకట్ ఇక్కుర్థి హాజరై అమెరికా సంయుక్త రాష్ట్రాలు హాజరై విద్యార్థులకు డేటా అనలిటిక్స్ ప్రాధాన్యం, భవిష్యత్ అవకాశాలు, పరిశోధనలో ఉద్యోగ రంగంలో దాని వినియోగాలపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. ఇందులో డా.ఎ.శోభ, కుమారి ఆర్.సత్యవతి సుమవల్లిక డా.ఎం.శివపార్వతి, ప్రొఫెసర్ ఎస్.జ్యోష్ణ, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఈనెల 28 నుంచి తుమ్మలగుంట గ్రౌండ్లో అండర్-14, 16, 18, 20 విభాగాల్లో బాలబాలికలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ కు క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి ఎస్.రాబర్ట్ రాజేంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూసిన క్రీడాకారులను సెప్టెంబరు 25 నుంచి 27వ తేదీ వరకు ఏలూరులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లె టిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు ఆధారుకార్డు, బర్త్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 86868 67079 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

## దొమ్మర కులం జీవో రద్దుకై ఎమ్మార్వోకు వినతి



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్) :** దొమ్మర కులాన్ని గిరి బలిజ కులంలో చేర్పించిన జీవోని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాపు కుల అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ తాసిల్దారు నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గాజులు నరసింహులు, కుమార్, గోపి రాయల్, సాయిరాం, మద్రి తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించండి..

**శ్రీకాళహస్తి కమిషనర్‌తో కాంగ్రెస్ నేతలు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కమిషనర్ గా బాధ్య తలు స్వీకరించిన సందర్భంగా భవాని ప్రసాద్ ని కాంగ్రెస్ పార్టీ నేత తలప దామోదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల యువ జన అధ్యక్షులు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## హరితరాయబారుల సమస్యల పరిష్కారానికి కృషి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** హరిత రాయబారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సఫాయి కర్మచారి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రకళ అన్నారు. మంగళవారం వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో ప్రోగ్రెసివ్ సఫాయి కర్మచారి సంఘం ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లకు అవగాహన కార్యక్ర మం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్ల ప్రాముఖ్యతను గురించి గ్రీన్ అంబాసిడర్లకు జాతీయ స్థాయిలో గుర్తింపు కోసం ప్రోగ్రెసివ్ సిపాయి ధర్మచారి సంఘం కృషి చేస్తోందన్నారు. ప్రోగ్రెసివ్ సఫాయి కరమచారి సంఘం తరపున గ్రీన్ అంబాసిడర్లకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని, జాతీయ, రాష్ట్రస్థాయిలో గ్రీన్ అంబాసిడర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో పురుషోత్తం మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఐ వి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా హరిత రాయబారులు కృషి చేయాలన్నారు. ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్లు పంచాయతీలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త లను వేరుచేసి సేకరించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్ల జీతాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, ఉమా శంకర్, చిన్నబ్బ రెడ్డి, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 29న కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను మంగళవారం అధికారులతో కలిసి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. కుప్పం మున్సిపాలిటీ 8 వ వార్డ్ లో గల పరమ సముద్రం నందు ఈ నెల 29 న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హంద్రీనీవ నీరు ద్వారా నిండిన చెరువును ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , తెదేపా నాయకులు మంగళవారం పరిశీలించారు. పపరమసముద్రం చెరువు వద్ద ముఖ్యమంత్రి పర్యటన కోసం జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. హంద్రీ నీవా కాలువ హంద్రీనీవ అధికారులు, కుప్పం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పోలీసు శాఖ డీఎస్పీ, భారత సారధి సి ఐ శంకరయ్య, , నాయకులు టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం, పట్టణ అధ్యక్షుడు రాజకుమార్, ,రేస్కో చైర్మన్ వి.జి. ప్రతాప్ , జనసేన కన్వీనర్ నరేష్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కాణిపాకం వెంకటేష్, డైరెక్టర్ ఆర్ముగం తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## సమర్థ నాయకుడు దయాకర్ రెడ్డి: భాజపా

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎన్నికైన సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సమర్థ నాయకుడని భాజపా చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి,పలువురు నాయకులు తెలిపారు.మంగళవారం నాయుడుపేట లోని పార్టీ కార్యాలయంలో సన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు,శాలువాలతో సన్మానించి, సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.నాయకులు ముద్దురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సుంకర రమణయ్య, పేట నరేష్ రెడ్డి,అంజూరు అంకయ్య, దువ్వూరు శ్రీ వర్ధన్ రెడ్డి, తదితరులు సన్నారెడ్డిని సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## కాకాణిని కలిసిన చిట్టమూరు నాయకులు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, వైయస్సార్సీపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి చిట్టమూరు మండల నాయకులు పలువురు కలిశారు. మంగళవారం నెల్లూరులోని కాకాణి నివాసంలో కలుసుకుని పుష్పగుచ్చం అందించి, శాలువాలతో సన్మానించారు. బెయిల్‌పై విడుదలైన కాకాణిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా కార్యదర్శి కామిరెడ్డి కస్తూరి రెడ్డి,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి,నాయకులు కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఆబాక కార్తీక్ రెడ్డిలు మాజీ మంత్రి కాకాణిని కలిసిన వారిలో ఉన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయకుల నే పూజిద్దామని చౌడేపల్లి గ్రామీణ పట్టణ సాంఘిక సేవా సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు మండలంలోని చారల మండల పరిషత్ స్కూల్ ఆవరణలో చౌడేపల్లి గ్రామీణ పట్టణ సాంఘిక సేవా సంఘం తరఫున 80 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిజిపిఎస్ సంస్థ ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి కోశాధికారి మల్లికార్జున మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించి జలధి కార్యక్రమంలో భాగంగా చెరువుల్లో కుంటల్లో నిమజ్జనం చేస్తే నీరు కాలుష్యం అవుతోందన్నారు. కాలుష్యమైన నీరు వల్ల అటు మత్స్య సంపద దెబ్బతినే అవకాశం వుందని పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని కాబట్టి మట్టి వినాయకుడినే పూజిద్దాం అని కోరారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రంలో కూడా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ, గణేష్ ,సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ ,స్థానిక యువకులు రెడ్డి ప్రకాష్ ,పవన్ కళ్యాణ్, కిరణ్, మునీంద్ర పాల్గొన్నారు.

## కాకాణిని కలిసిన వైసీపీ నేతలు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధ్వర్యంలో, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి సమక్షంలో ఇటీవల కూటమి ప్రభుత్వం చేసిన కుట్రపూరిత అక్రమ కేసుల అక్రమ అరెస్ట్ కారణం గా జైల్లో రిమాండ్ లో ఉండి బెయిల్ మీద విడుదుల అయిన నెల్లూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గారిని మండలంలోని వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,రఘు నాయుడు,ఎల్లు మోహన్, దయా కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తూపిలిపాళెం బీచ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తూపిలిపాళెం బీచ్ వద్ద మంగళవారం రెవెన్యూ, పోలీసు అధికారులు నిమజ్జ ఏర్పాట్లును పర్యవేక్షించారు . వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నిమజ్జనానికి వచ్చే భక్తులకు అవసరమైన బీచ్ వద్దకు వాహన రహదారులు, షామియాన వసతి, పార్కింగ్ తదితర సదుపాయలను అధికారులు ఏర్పాటు చేశారు. మద్యం సేవించిన వారిని బీచ్ వద్దకు ఎట్టి : పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఎస్సై నాగబాబు హెచ్చరించారు. అలాగే నిమజ్జనానికి వచ్చే భక్తులు అధికారులకు సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సముద్రం వద్ద నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఆరా అఖిల్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే నిమజ్జనాలకు అనుమతించడం జరుగుతుందన్నారు. నిమజ్జసాలు జరుగు అన్ని ' రోజుల్లో తూపిలిపాళెం, ఓడపాళెం బీచ్ల వద్ద రెవిన్యూ, పోలీసు అధికారులచే భధ్రత కల్పించడంలి జరుగుతుందన్నారు.



## నేటి నుంచి శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**- భక్తులకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** నేటి నుంచి శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమై సెప్టెంబరు 16వ తేదీ వరకు జరుపబడుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.వివిధ శాఖల అధికారులు సమన్వంతో పనిచేసే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాణిపాకం ఆలయ ఈఓ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, ఈ ఓ పెంచల కిషోర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 27 నుండి సెప్టెంబరు 16 వరకు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా భక్తులకు మంచి దర్శనం కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు, ఆర్డీవో, డి.ఎస్.పి, ఆలయ ఈవో ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పది కాలాలపాటు భక్తుల గుండెల్లో నిలిచిపోయేలా బ్రహ్మోత్సవాలనునిర్వహించుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి ఆలయ ఈఓ అధ్యక్షతన సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారని, ఈ కమిటీ ద్వారా ప్రాథమిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారన్నారు. ఆలయ ఈఓ, విద్యుత్ అధికారులు, ఫైర్ ఆఫీస్ అధికారులు సమగ్రంగా ఆలయం వెలుపల, ఆలయంలోపల విద్యుత్ సౌకర్యం ఎలా ఉన్నది, పరిశీలించి సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చిత్తూరు ఆర్డీవో పర్యవేక్షణలోపై కార్యక్రమాలునిర్వహించాలని ఆదేశించారు. ఉత్సవాలనందు ఎలాంటిపొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీవిధులు నిర్వర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఉత్సవాలు సందర్భంగావైద్యశాఖఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అంబులెన్సులు, నైపుణ్యం కలిగిన డాక్టర్లను నియమించాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా ఫైర్ ఆఫీసర్, ఆర్డబ్ల్యూఎస్ సూపర్డెంట్ ఇంజనీర్, ఎస్పీడీఎస్ఎల్, డిఎంహెచ్ఓ , సంబంధిత డీఎస్పీలు, జిల్లా లోని ఈ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీ కోట రోడ్డు, దాసుకుప్పం బైపాస్ నిర్మాణానికి చొరవ చూపండి

**: కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే**

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** దుస్థితిలో ఉన్న టీపీ కోట రోడ్డు నిర్మాణానికి వెంటనే చొరవ చూపాలని, దాసుకుప్పం బైపాస్ రోడ్డుకు త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి, నిర్మాణ పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ లను కోరారు.మంగళవారం తిరుపతి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని ఈ మేరకు కలెక్టర్, జేసీ లకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆరణియార్ పర్యాటక అభివృద్ధి మరో 40 లక్షలు కేటాయించాలి.అలాగే అరణియార్ పర్యటక అభివృద్ధికి అదనంగా రూ.40 లక్షలు కేటాయించి పనులు పూర్తయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ వద్దే ఉన్న తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.అరణియార్ పర్యటక అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించాలని కలెక్టర్ వెంకటేశ్వర్లు సైతం తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి సిఫార్సు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు.తన విజ్ఞప్తికి కలెక్టర్, జేసీ, తుడా చైర్మన్ లు సానుకూలంగా స్పందించినట్లు, రోడ్ల నిర్మాణం, అరణియార్ పర్యటక అభివృద్ధికి అదనపు నిధులు మంజూరుకు తప్పక కృషి చేస్తామని వారు తెలిపినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ వెంకట శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి హాస్టల్ సొసైటీ ఉద్యోగులకు న్యాయం చేయండి..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** టీటీడీలోని హాస్టల్స్ సొసైటీ ఉద్యోగులకు వేతనాలు పెంచి న్యాయం చేయాలనిటీటీడీ హాస్టల్స్ సొసైటీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీధర్, దొరస్వామి, హరికృష్ణ, దిలీప్, పవన్‌లు టీటీడీ బోర్డు చైర్మన్,ఈవోలకు మంగళవారం ఒక ప్రకటనలో భాగంగా విజ్ఞప్తి చేశారు.టిటిడి హాస్టల్స్‌లో గత 15 సంవత్సరాలుగా సోసైటీల ద్వారా దాదాపు 81 మంది కుక్స్, కిచెన్ హెల్పర్లు, క్లీనర్లు, మేట్రన్లు, విద్యార్థుల కేర్‌టేకర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ సిబ్బంది సేవలందిస్తున్నప్పటికీ, వీరందరినీ నైపుణ్యం లేని వారిగా గుర్తించి



వేతనాల పెంపులో అన్యాయం చేయబడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.టీటీడీ బోర్డు రెసల్యూషన్ నెంబర్ 568, ఫిబ్రవరి 26 (2024) ప్రకారం వేతనాల పెంపు ఆమోదించబడిన ప్పటికీ, ఇతర విభాగాలైన అన్నదానం క్యాంటీన్ (తిరుమల, తిరుపతి), వేదపాఠశా లలు, ఎస్వీ సంగీత నృత్య కళాశాల హాస్టల్, గోశాల, విజిలెన్స్, ఈడీపీ వంటి విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్/సొసైటీ ఉద్యోగులకు మార్చి 2024 నుండి పెంపు అమలులోకి వచ్చిందన్నారు. అక్కడ కుక్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, స్టూడెంట్ కేర్‌టేకర్లకు 21,500, క్లీనర్లు, సెక్యూరిటీ సిబ్బందికి రూ.18,500ల వేతనం అమలు చేశారు. అయితే హాస్టల్ సొసైటీ ఉద్యోగులకు మాత్రం ఈ సవరణ వర్తింపచేయలేదని వాపోయారు.ఈ స్పష్టమైన అన్యాయం తక్షణమే సరిచేసి, 2024 మార్చి నుండి మాకు కూడా పెంచిన వేతనాలు అమలు చేయాలని తాము పలు సార్లు టిటిడి బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులను అభ్యర్థించినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఈ సమస్య పరిష్కరించి, టిటిడి హాస్టల్ ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు టిటిడి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడుని కోరారు.

## బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన అవసరం

**- చిత్తూరు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి భారతి**



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలపై ప్రతి విద్యార్థిని అవగాహన అవసరమని చిత్తూరు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి అన్నారు. మంగళవారం కార్వేటి నగరంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, చాకలి వానికుంట గిరిజన కాలనీలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు మర్రి శేఖర్ అధ్యక్షుడు జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 18 సంవత్సరాలలోపు వివాహాలు చేసుకోకూడదని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మీ ఇంట్లో తల్లిదండ్రులు 18 సంవత్సరాల లోపు పెళ్లి చేసుకోవాలనుకుని చెప్పిన వెంటనే రెవిన్యూ అధికారులకు ఐసిడిఎస్ శాఖ అధికారులకు లేక మొబైల్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఫోన్ ద్వారా సమాచార ఇవ్వాలని తెలిపారు. చిన్న వయసులో లవ్ అంటే అది ఒక అట్రాక్షన్ అని జీవితం కాదన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత వివాహాలు చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని మండల వైద్యాధికారి భువనేశ్వరి, సిడిపిఓ శోభారాణి, మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ నాగరాజు, కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఈవో నాగరత్నమ్మ, సెల్వి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఏఎస్ఐలు గోవిందస్వామి ఏలుమలై పాల్గొన్నారు.
















వి
నా
య
క
చ
వి
తి
శు
భా
కాం
క్ష
లు
















# సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 29న కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను శనివారం అధికారులతో కలిసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. శ్రీశైలం నుండి కుప్పం వరకు హంద్రీనీవా ద్వారా పరమసముద్రం చేరుకున్న కృష్ణమ్మ జలాలను ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కడ అడ్వైజర్ రాజ్ కుమార్, రెస్కోచైర్మన్ ప్రతాప్, టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్‌లు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు.
















## వైభవంగా సామవేద ఉపాకర్మ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో సామవేద ఉపాకర్మ శాస్త్రోక్త పద్ధతిలో భక్తిశ్రద్ధలతో వైభవంగా మంగళవారం నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరంలో జరిగిన ఈ కార్యక్రమంతో వర్సిటీ ప్రాంగణం వేదమంత్రాల ఘోషతో హోరెత్తింది. ప్రతి ఏడాది భాద్రపద శుక్లపక్షహస్తా నక్షత్రంలో ఉపాకర్మ నిర్వహించడం వేద సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ కర్మ కేవలం శరీర శుద్ధికే పరిమితం కాకుండా, విద్యార్థుల మనోశుద్ధి, బుద్ధిశుద్ధి, విద్యాభివృద్ధికి పునాది వేస్తుందని వర్సిటీ అధ్యాపకులు, పండితులు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శరీర శుద్ధికోసం పంచగవ్య ప్రాసన, సర్వపాతక నివారణార్థం మహాసంకల్ప స్నానం, విద్యాభివృద్ధికోసం నూతన యజ్ఞోపవీత ధారణ, ఋషి, దేవత, పితృ పూజలు, నవగ్రహ హోమం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉపాకర్మకు సామవేద విభాగాధ్యక్షులు డాక్టర్ గిరిజా ప్రసాద్ షడంగి పర్యవేక్షణ వహించగా, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మానుష రూపంలో మన గణపయ్య



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పబ్లిక్ స్కూల్ ఆవరణలో మంగళవారం వినాయక చవితి ఉత్సవాన్ని, అంబరాన్ని తాకే సంబరాలతో జరుపుకున్నారు. విద్యార్థులు గణపతి ఆకారంలో కూర్చుని ఆ భక్తవత్సలున్ని ఆవిష్కరింప చేశారు. విద్యార్థులతో గణపతి వేషధారణ ఆహుతులను విశేషంగా ఆకర్షించింది. గణపతి పాటలతో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్ పర్సన్ ఎస్. శాంతా నాగరాజు, ప్రధానోపాధ్యాయిని వి.దమయంతి, ఉప ప్రధానోపాధ్యాయిని బి.ప్రియ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు. ఛైర్ పర్సన్ శాంతా మాట్లాడుతూ మన ఆచార సాంప్రదాయాలను విద్యార్థులందరికీ తెలుపుతు న్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## ఉచితంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జనసేన నేత



**పుంగనూరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నియోజకవర్గ జనసేన నేత ఎన్‌వీఆర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డి వినాయక చవితి సందర్భంగా కొన్ని వందల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామంలోనూ యువత వినాయక చవితిని పురస్కరించుకొని అత్యంత వైభవంగా పండుగ నిర్వహించుకోవాలని ఆ దేవ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.

## నూతన ఆలయ,విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు



**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం గుంటక్రిందపల్లి గ్రామంలో వయ్యాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ రేణుకా పరమేశ్వరి మాతమ్మ నూతన ఆలయం విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. ముందుగా గుంటక్రిందపల్లి గ్రామం ప్రజలు పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక హోమం పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేష వస్త్రముతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ మూర్తి, మావలపల్లి వెంకటేష్ నాయుడు, శ్రీవారి సురేష్, పసల కృష్ణయ్య, ఆవుల శ్రీనివాసులు, అంకయ్య, చందు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడి పాడె మోసిన ఎమ్మెల్యే గాలి భాను



**నగరి మేజర్‌న్యూస్ :** విజయపురం మండలం క్షురికాపురం కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రాజు స్వర్గస్తులయ్యారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ వారి భౌతిక కాయం సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం పాడె మోసారు. మండలంలో తెలుగుదేశం పార్టీ గొప్ప నాయకున్ని కోల్పోవడం బాధాకరం, విష్ణువర్ధన్ రాజు మరణం పార్టీ కు తీరని లోటు అని ఎమ్మెల్యే తెలిపారు. నీతి, నిజాయితీ,నిరాడంబరం, నిబద్ధత, పార్టీ పట్ల విధేయత, క్రమశిక్షణ గల్గిన సీనియర్ నాయకున్ని తెలుగుదేశం పార్టీ కోల్పోవడం పార్టీ కు, తనకి వ్యక్తిగతం గా తీరని లోటని ఎమ్మెల్యే తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పూజిద్దాం

### - నగర మేయర్ అముద



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** నగర ప్రజలు పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని నగర మేయర్ ఎస్ అముద పిలుపునిచ్చారు. మంగళవారం నగర పాలక కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం పర్యావరణ కార్యదర్శులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. పి.లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణ హితంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలను వినియోగించాలన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. నగర ప్రజలు వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, మట్టి విగ్రహాలను పూజకు వినియోగించాలని కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టమంచి చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



తిరుపతి రూరల్ మేజర్ న్యూస్ తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజల సంక్షేమార్థం రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను, స్థానిక ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని ఆదేశాల మేరకు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బిరుదాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల నిర్ణయంతో ఒక కొత్త ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ అవసరమైన నిత్యావసర సరుకులను మరింత సులువుతరంగా వేగవంతం చేసేందుకు క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డును జారీ చేసిందని తద్వారా ప్రజ సంక్షేమ పథకాలు, నిత్యావసర సరుకులు ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా నిర్వహణ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తుమ్మలగుంట వీఆర్వో రమేష్, పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ఎన్.సుబ్బరామిరెడ్డి, ఎంపిటిసి వై.బుజ్జమ్మ, ఉప సర్పంచ్ బిరుదాల గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే రేషన్‌షాప్ డీలర్ ఎస్. శ్రీధర్‌రెడ్డి, ఓ.కేశవులు శెట్టి, ఎస్. వెంకటేష్ నాయుడు, టి.లక్ష్మీనారాయణ, పి.మనోహర్, యోగానంద రెడ్డి, మోహన్, చక్రపతి, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

### - మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం పార్లమెంట్ కమిటీ, పార్లమెంట్ అనుబంధ కమిటీలు, రాష్ట్ర కమిటీకి ప్రతిపాదనలు పంపడానికి తెలుగుదేశం పార్టీ త్రిసభ్య కమిటీ సభ్యులు తిరుపతిలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సవిత, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రి యల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామ రాజు. ఆంధ్రప్ర దేశ్ బ్రాహ్మణ సంక్షేమం అభివృద్ధి సంస్థ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్ ల ఆధ్వర్యంలో రేణిగుంట పాత చెక్ పోస్ట్ వద్ద వున్న వై. కన్వెన్షనల్ హాల్‌లో మంగళవారం జరిగింది. టీడీపీ పార్లమెంటు స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి ఎస్సీవీ నాయుడుతో పాటు పలువురు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## సుధహాలో ఘనంగా చవితి వేడుకలు



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాయల చెరువు రోడ్డు లోని సుధహా హైస్కూల్ మంగళవారం వినాయక చవితి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చిన్నారులు వినాయకుని వేషధారణలతో సం దడి చేశారు. పర్యావరణ పరిరక్షణపై పిల్లలకు అవగాహన కల్పించి, పర్యావరణానికి హానిలేని మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పూజించాలని విద్యార్థులకు సూచించారు. ఇందులో ప్రధాన ఉపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీఆర్ సెట్ కన్వీనర్‌గా సురేంద్రబాబు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూ గ్రంథాలయ అధికారి, పరీక్షల విభాగం డీన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు ఏపీఆర్ సెట్ కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఆయన రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డి ప్రవేశాల ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్వీయూ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు నియామక పత్రాలను అందజేశారు.

## సచివాలయం ఉద్యోగుల సేవలు అభినందనీయం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సచివాలయం ఉద్యోగుల సేవలు అభినందనీయమని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. మండలంలోని కొమరగుంట సచివాలయం పరిధిలోని సచివాలయం ఉద్యోగులు ఇటీవల బదిలీ కావడంతో ఇనాం కొత్తూరు పంచాయతీ భవనంలో సన్మాన కార్యక్రమం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు బదిలీపై వెళ్లినా, పనిచేసే చోట అంకిత భావంతో పనిచేసి ప్రజల నుండి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఇనాం కొత్తూరు సర్పంచ్ మమత మోహన్ రెడ్డి, కొమరుకుంట ఎంపీటీసీలు ముని చంద్రారెడ్డి, కొమరగుంట సర్పంచ్ ద్రాక్షాయణి బదిలీపై వెళ్లిన ఉద్యోగులను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కటారి మోహన్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ మండలంలోని రాయల పేట గ్రామంలోని అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి హేమలత, అగ్రికల్చర్ అసిస్టెంట్ అనిల్, పంచాయతీ కార్యదర్శులు రెడ్డి శేఖర్, శశికళ పాల్గొన్నారు.

## గిరి బలిజ జీఓ రద్దు చేయాలి

### - జాతీయ కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గోపి రాయల్



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** గిరి బలిజ జీవో ను వెంటనే రద్దు చేయాలని జాతీయ కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గోపి రాయల్ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు విజయబాబు అన్నారు ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం తాసిల్దార్ కి గిరి బలిజ జీవో నెంబర్ 179 రద్దు పరచాలని వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా గోపి రాయల్ మాట్లాడుతూ దొమ్మర కులస్తుల్ని బలిజ కులస్తుల గా రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు దొమ్మర కులం అభివృద్ధికి కాపు కులం అడ్డురాదు అని తమ హక్కుల కోసమే పోరాడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణయ్య రమణ రాయల్ భాస్కర్ గోపి సుబ్బానాయుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ

**పలమనేరు మేజర్ న్యూస్:** మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి జే. మురళీకృష్ణ ఎరువుల దుకాణాన్ని తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మన గ్రోమోర్ సెంటర్లో నిల్వ ఉన్న ఎరువులును, వాటికి సంబంధించి రికార్డ్స్ ను పరిశీలించి డిబిటి విధానాన్ని సమీక్ష నిర్వహించి, ఎంఆర్పి ధరలకు రైతులకు ఎరువులు విక్రయించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ పుంగనూరు శివకుమార్, ఏఓ సంధ్యా, ఏఈఓ కుమార నాయుడు, తదితరులు పాల్గొనారు .



## ఉచితంగా వినాయక విగ్రహాలు పంపిణీ



**పుంగనూరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో టిడిపి యువ నాయకుడు ఆర్‌విటి బాబు వినాయక చవితి సందర్భంగా కొన్ని వందల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌడేపల్లి, సోమల, మదనపల్లి, రామసముద్రం, కుప్పం మండలాల్లోని ప్రతి మారుమూల గ్రామంలోనూ యువత వినాయక చవితిని పురస్కరించుకొని అత్యంత వైభవంగా పండుగ నిర్వహించుకోవాలని ఉచితంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేసామన్నారు. ఆ దేవ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.

## సంప్రదాయపద్ధంగా గౌరీదేవి నోములు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలోని కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలో గౌరీదేవి నోములను సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో వేద పండితులు ఆలూరు సత్యనారాయణ శర్మ చే ఉదయాన్నే నోములు నోచుకున్నారు. ముత్తయిదువులకు వాయినాలను అందించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ముందురోజే సందడిగా మొదలయ్యాయి. బజారు వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బజారు వీధుల్లో రకరకాల వినాయక విగ్రహాలను అమ్మకానికి ఉంచారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పండుగను జరుపుకునేందుకు ఉత్సాహం చూపుతున్న. వివిధ రూపాల్లో, ఆకర్షణీయమైన రంగుల్లో తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. పర్యావరణ హితమైన మట్టి గణపతులకు ఈ ఏడాది ప్రజల నుండి అధిక మద్దతు లభిస్తోంది. కొందరు చిన్న విగ్రహాలను ఇళ్లలో ప్రతిష్ఠించుకుంటుండగా, మరికొందరు పెద్ద విగ్రహాలను సామూహికంగా ప్రతిష్ఠించేందుకు సిద్ధమవుతున్నారు. పూజకు కావలసిన అన్ని సామాగ్రిని అమ్మే దుకాణాలు కూడా కళకళలాడుతున్నాయి. పూజకు అవసరమైన పత్రాలు, పుష్పాలు, పండ్లు, ప్రసాదాలు, దీపాలు, అగరవత్తులు వంటివి విక్రయించే దుకాణాల వద్ద జనం ఎగబడుతున్నారు. మొత్తం మీద నాయుడుపేటలో వినాయక చవితి సందడి అంబరాన్నంటుతోంది.

## మండలం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



**తోట్టంబేడు మేజర్ న్యూస్ :** తొట్టంబేడు మండలం అన్ని వర్గాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు. మట్టి విగ్రహాలతో వినాయక స్వామిని పూజించి పర్యావరణం కాపాడాలని కోరారు.

## అక్రమంగా మట్టి తమిళనాడుకు తరలిస్తే కఠిన చర్యలు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** అక్రమంగా మట్టిని తమిళనాడుకు తరలిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథపిళ్లై అన్నారు మంగళవారం ఎస్ఆర్ పురం మండలం 52 కనీకాపురం కమ్మరాయ గుట్టలో హిటాచి టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించడం జరిగింది చిత్తూరు తర్చూరు జాతీయ రహదారి పనుల కోసం మట్టిని తరలిస్తున్నారని అక్కడ కెసిసి కాంట్రాక్టర్ తెలిపారు దీనితో అనుమతి పత్రాలు చూపించేంతవరకు తాత్కాలికంగా పనులను ఆపివేయాలని తెలియజేసి పనులను నిలిపివేశారు దీనిపై ఎమ్మార్వో ను వివరణ కోరగా గతంలో మైనింగ్ డిపార్ట్మెంట్ ద్వారా జాతీయ రహదారి పనులకు మట్టి అవసరమని మాకు పర్మిషన్ కావాలని1 లక్ష 50 వేల క్యూబిక్ మీటర్ కావాలని దరఖాస్తు చేసుకున్నారు తరువాత పర్మిషన్ 30 వేల క్యూబి క్ వరకు పర్మిషన్ ఇస్తే చాలని అనడంతో తాత్కాలిక ఎన్ఓసిని మైనింగ్ డిపార్ట్మెంట్ కు పంపించడం జరిగింది కానీ దీనిపై స్పష్టమైన వివరాల కొరకు అనగా రాయల్టీ కట్టినారా లేదా అనే విషయం కొరకు మైనింగ్ డిపార్ట్మెంట్ వారు అనుమతి పత్రాలను అడిగి ఉన్నాము అది వచ్చిన వెంటనే పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటే వాళ్ల పనులు వాళ్ళు చేసుకోవచ్చు లేదంటే వాటిపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## మాట ప్రకారం మెగా డీఎస్సి నిర్వహణ : ఎమ్మెల్యే అమర్

**- నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం**
**- సంస్కరణల అమలు...బడులకు నూతన వెలుగులు**
**- ఏడాదికో డిఎస్సీ పేరిట దగా చేసిన జగన్ రెడ్డి**
**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమర్**



**పలమనేరు మేజర్‌న్యూస్:** యువతకు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక ప్రతి ఏటా మెగా డీఎస్సీని నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామని అన్నారు. దీంతో ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డామన్నారు. యువత బాగుపడటం ఇష్టం లేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించారని వాటన్నిటిని అధిగమించి మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్నారని నారా లోకేష్ ను కొనియాడారు. చంద్రబాబు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డీఎస్సీలు నిర్వహించి లక్ష ఎనభై వేలకుకు పైగా పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులలో అధిక శాతం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనన్నారు. అయితే 2019 ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ ఇస్తానని మాట ఇచ్చిన జగన్ రెడ్డి గత ఎన్నికలకు రెండు నెలల ముందు డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. ఇక ప్రతి ఏడాది డీఎస్సీ అని అధికారం చేతుల్లో ఉన్నప్పుడు ఒక డీఎస్సీ కూడా ప్రకటించకుండా మెగా జంబో,మినీ డీఎస్సీ అని కాలం గడిపేసి నిరుద్యోగులను జగన్ దగా చేశారని విమర్శించారు.

## 28న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

### -జబ్బాల శ్రీనివాసులు పిలుపు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** ఈనెల 28వ తేదీ గురువారం అన్నమయ్య జిల్లా, రాయచోటిలోని అజయ్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 11 గంటల నుంచి జరిగే ఆంధ్రప్రదేశ్ కురుబ,కురుమ,కురువ సంఘం యొక్క రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశంలో భాగంగా అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని



అలాగే యువత కమిటీ,మహిళా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కురుబ కులస్తులందరూ సర్పంచులుగా ఎంపీటీసీలుగా కౌన్సిలర్లుగా ఎంపీలుగా జడ్పిటిసిలుగా పోటీ చేయడానికి అత్యధిక అవకాశాలు ఉన్నందున రాష్ట్ర కమిటీ సభ్యులు తమ కులస్తులందరికీ వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 11,12 తేదీల్లో రెండు రోజులపాటు విజయవాడలో భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 28వ తేదీ జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాలైన కోడూరు, రాజంపేట, రాయచోటి,తంబళ్లపల్లి, మదనపల్లి,పీలేరులోని కురుబ, కురుమ, కురువ కులస్తులందరూ పెద్ద ఎత్తున హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెడ్డి కుమార్, ప్రతినిధులు బుడే శ్రీనివాసులు,కప్పల రాజన్న,గుడి రామానుజులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి కూటమి ప్రభుత్వం శుభవార్త

**- మండపాలకు ఉచితంగా విద్యుత్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా భక్తులకు కూటమి ప్రభుత్వం గొప్ప కానుకను ప్రకటించిందని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు సక్కూరు ధనంజయరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా చిన్న పల్లి నుంచి నగరాలు, పట్టణాల్లో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. అందుకు కూడలి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున విగ్రహాలు ఏర్పాటు చేసి మండపాలను నిర్మిస్తారు. పండుగను మూడు నుంచి తొమ్మిది రోజులు పాటు నిర్వహిస్తారని అయితే ఈ మండపాలకు విద్యుత్తు అవసరం ఎంతో ఉంటుందన్నారు. ఈ మండపాలకు విద్యుత్తు వాడుకోవాలంటే డబ్బులు తప్పనిసరిగా చెల్లించాల్సి ఉండేది. దీనిపై ఎన్నో ఆంక్షలు ఉండేవి. దీనిని గుర్తించిన యువ నాయకుడు నారా లోకేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో మండపాలకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేయాలని నిర్ణయించి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

## ఉడ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకు ఘనంగా సన్మానం



**కుప్పం,మేజర్ న్యూస్:** ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబును ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎంపీ.ప్రకాష్ కుప్పం ఎంఎస్ పి నియోజక వర్గ కో ఇన్చార్జ్ పీ. వెంకటేష్ సంయుక్తంగా మాట్లాడుతూ డాక్టర్ సురేష్‌బాబు పేద ప్రజలకు అనేక సేవలు అందించిన ప్రాక్యత వైద్యనిపులు ఆయన వైద్య సేవలను అందించడమే కాకుండా పేద ప్రజలకు ఉచిత చికిత్స అందించే మానవతావాది డాక్టర్ సుదీర్ బాబుకి ఉడా చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.స్తూ సురేష్ బాబుకి ఎమ్మార్పీఎస్, అను బంధ సంఘాలు నాయకులు కలిసి ఆయనకు ఘనంగా సన్మానించారు. ఆయను కలిసిన వారిలో కుప్పం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు పాపన్న, కుప్పం సీనియర్ నాయకులు శంకర్, కుప్పం మాజీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర, రామకుప్పం మండల ఇంచార్జ్ బి గోవిందప్ప, రామకుప్పం మాజీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ నాయకులు వెంకటస్వామి, శాంతిపురం మండలం ఇంచార్జ్ రవీంద్ర, రామకు ప్పం ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు పిడిఆర్ జయప్ప, రామకుప్పం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు అజయ్, రామకుప్పం మండలం యువసేన అధ్యక్షుడు ఎన్ పలని, ఎంఎస్‌పి ప్రధాన కార్యదర్శి జి వెంకటేష్, ఎంఎస్ పి ప్రచార కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## బృందావన్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** నగరం లోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు పాఠశాల వ్యవస్థాపకులు శైలజా కుమారి పాఠశాల డైరెక్టర్ ప్రియా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మట్టి విగ్రహ ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలలో చదవకునే విద్యార్థులు గణనాథునిపై విభిన్న నృత్యాలను, ప్రదర్శించారు. భక్తి పాటలను గానం చేయడం జరిగినది, అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను కార్యక్రమం జయప్రదం చేసిన ప్రతి ఒక్కరిని పాఠశాల ప్రిన్సిపాల్ గారు అభినందించడం జరిగినది పిల్లలు ఆకులతో పుష్పాలతో వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను తయారు చేశారు చివరగా ప్రసాద పంపకంతో వినాయక చవితి కార్యక్రమం చాలా భక్తిశ్రద్ధలతో పూర్తి చేయడం జరిగింది,పాఠశాల వ్యవస్థాపకులు శైలజా కుమారి మాట్లాడుతూ పండుగలలో తొలి పూజ విఘ్న వినాయకుడికే ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు మన సాంప్రదాయాలు తెలుసుకోవాలంటే పండుగలు గూర్చి వాటి ప్రత్యేకతను గూర్చి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు వినతి**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం శ్రీ ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మకు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం వినతి పత్రం సమర్పించారు. మంగళవారం శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ నందు మంత్రిని కలిసి ఆయన ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎం రామచంద్రయ్య, పండ్లూరు గోవింద శెట్టి, కే సిద్దయ్య, టి మోహన్,.నరసింహులు, ఏ అరుణాచలం, జి రామచంద్రయ్య, టీ జగదీష్, కే బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్
కమిటీ సభ్యులకు మా మండల ప్రజలకు
వినాయక చవితి
శుభాకాంక్షలు
కంగా నెల్లూరు వెంకట రమణ
ఎస్సీ.ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్
కమిటీ ఉపాధ్యక్షులు పుంగనూరు.


వినాయక చవితి
శుభాకాంక్షలు
మండలంలోని రైతులకు
వ్యవసాయ శాఖ
అధికారులకు
సిబ్బందికి, మా మిత్రులకు
శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు
అగ్రికల్చర్ ఆఫీసర్, పుంగనూరు.


వినాయక చవితి శుభాకాంక్షలు
మా కష్టమర్లకు, పట్టణ ప్రజలకు
మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు
వినాయకచవితి శుభాకాంక్షలు
మట్టి గణపతులను పూజిద్దాం!
పర్యావరణాన్ని కాపాడుదాం!!
కుమ్మర గిరిబాబు
Siddi Ganapathy Kala Arts
పుంగనూరు


వినాయక చవితి
శుభాకాంక్షలు
గ్రామ పంచాయతీ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు
వినాయక చవితి శుభాకాంక్షలు
గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం..
పంచాయతీ అభివృద్ధికి సహకరిద్దాం..
రేణిగుంట టీడీపీ
మండల అధ్యక్షులు
రెడ్డెప్పగారి బత్తెమ్మ
సర్పంచ్, జి.పాళ్యం గ్రామ పంచాయతీ
ఎం.వెంకట సుబ్బారెడ్డి
పంచాయతీ కార్యదర్శి, జి.పాళ్యం పంచాయతీ


GATE EDUCATIONAL INSTITUTIONS TIRUPATI
GATE INSTITUTE OF TECHNOLOGY & MANAGEMENT SCIENCES
(Approved by AICTE, New Delhi & Affiliated to Sri Venkateswara University, TIRUPATI)
MBA * MCA * BCA
వినాయక చవితి శుభాకాంక్షలు
మట్టి వినాయకున్ని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
CODE GTMT
DUAL SPECIALISATION IN
MBA-120 Seats
MCA-120 Seats
BCA-120 Seats
• Finance
• Human Resources
• Marketing • Systems
Admissions OPEN
• Special Classes for Communication Skills and Personality Development
• Campus Recruitment Training
# Chiguruvada N. Kandriga, R.C.Road, TIRUPATI
Ph : 9966668861, 8099088704, 99892 94144
www.gatetirupati.com - www.facebook.com/gitamsbschool


వినాయక చవితి
శుభాకాంక్షలు

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆది దేవుడైన వినాయకుడు సర్వ విఘ్నాలను తొలగించి జిల్లా ప్రజలకు మంచి చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని, మట్టి గణపతిని పూజించాలని కోరారు.

## జూ లో వృద్ధాప్యంతో సింహం మృతి...

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్క్ లోని 25 సంవత్సరాల ఇందు నామకరణం గల ఆడ సింహం మంగళవారం ఉదయం వృద్ధాప్య సమస్యలతో మృతి చెందింది. జూ క్యూరేటర్ సెల్వం వెటర్నరీ కళాశాల వైద్యులకు సమాచారం అందించడంతో మృతి చెందిన ఇందు సింహము కు వెటర్నరీ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం జూ పార్కులో అంత్య క్రియలు నిర్వహించారు. ఈ సింహం ఏడాది వయసులో ఉన్నప్పుడు మహారాష్ట్ర థానే సర్కస్ ఉండగా అప్పుడు ఇక్కడికి తీసుకొచ్చారు. ఆ సింహం జీవితకాలం 15 సంవత్సరాలు అయినప్పటికీ జూలో పనిచేసే సింహం కేర్ టేకర్లు వాటి ఆలనా పాలన సమయానికి ఆహారం అందించడం వల్ల మరో 10 ఏళ్ల పాటు జీవితకాలం అదనంగా బతికింది. ఏది ఏమైనా జూ పార్కులు సింహాల విభాగంలో పనిచేసే కేర్ టేకర్లు సింహాల ఆలన పాలన సకాలంలో చూస్తుండటం వల్లే వాటి లైఫ్ టైం మరింత పెరిగిందని సిబ్బంది చెబుతున్నారు.

## కోలా ఆనంద్‌కు సన్మానం చేసిన వారి మిత్రబృందం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా వారి మిత్ర బృందం నవయుగ విల్ నారాయణ, పసలరవి వారి బృందం కోలా ఆనంద్ కి ఘన సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మా మిత్రులు, శ్రీకాళహస్తి వాసి కోలా ఆనంద్ కు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవి రావడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు.



## వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో శ్రీకాళహస్తి, తిరుపతి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా హిందువుల తొలి పండగ అయిన పిల్లారి చవితిగా పిలిచే వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయక స్వామి వారిని పూజించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## వినాయక చవితి పర్వదినానికి ముస్తాబవుతున్న మోక్ష గణపతి ఆలయం

**చౌడేపల్లి సూరత్ మేజర్‌న్యూస్:** మండలంలో శెట్టిపేట సర్కిల్ లో నియోజకవర్గంలోనే ప్రత్యేకంగా మోక్ష గణపతి ఆలయంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు మాదిరాజు లక్ష్మీపతి రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహం ఆరు గ్రామాలలో మంగళ వాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటల మధ్య కోలాహలంగా ఊరేగింపుగా కార్యక్రమం జరుగుతుంది. జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా ప్రత్యేకంగా గణపతి తలపై మోక్షాన్ని అందించే పరమశివుడు, ఆయన తనయుడు వినాయక స్వామి కొలువై ఉన్నాడు . మోక్షాన్ని అందించే పరమశివుడు, వినాయకుడు ఇరువురి దేవుళ్ళ కలయికతో మోక్ష గణపతి ఆలయంగా భక్తుల కొంగు బంగారం గా విరాజిల్లుతున్న ఆలయంలో వినాయక చవితి రోజు ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకోని స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని మాదిరాజు లక్ష్మీపతి రాజు ,పురుషోత్తతం రాజు, గ్రామ ప్రజలు కోరడం అయినది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి పై వరుస రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటూ మండలంలోని ప్రజలకు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి.ఇద్దరు వ్యక్తులు స్వగ్రామం ఎగవతాగేలి నుండి నాయుడుపేట పోతుండగా మండలంలోని చెంబడి పాలెం వద్ద జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఇద్దరు వ్యక్తులు నాయుడుపేట కు వినాయక విగ్రహ బొమ్మలు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంలో ఓవర్ స్పీడ్ తో పోతుండగా మార్గ మధ్యలోని చెంబడి పాలెం వద్ద స్తంబాలు ఢీ కొని గాయాలు పాలయ్యారు.ఇద్దరిలో ఒకరికి తల దెబ్బ తగలడంతో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ అంబులెన్సు సహాయంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.






## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం: బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** హిందూ సాంప్రదాయాల్లో తొలి పండుగగా భావించే వినాయక చవితి, భారతీయ సంస్కృతిక ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విశిష్ట పండుగ అని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప తెలిపారు. ఈ ఉత్సవాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించి దేశ గౌరవాన్ని ఇనుమడింపజేయాలని ఆయన పిలుపునిచ్చారు. గణనాథుడి ఆరాధనలో సమాజానికి ఒక ఆధ్యాత్మిక దిశా నిర్దేశం దాగి ఉందని, అందుకే ఈ పండుగను అసాంప్రదాయిక చేష్టలకు వేదిక చేయరాదని స్పష్టంచేశారు. గణేష్ ఉత్సవాలు ప్రతి భక్తుడి జీవితంలో ఆధ్యాత్మిక శక్తిని నింపుతాయి. కానీ ఈ పవిత్ర వేడుకలను ఘనంగా చేస్తున్నామనే పేరుతో ఒకరితో ఒకరు పోటీపడి డీజేలు, రికార్డింగ్ డాన్సులు, అర్ధనగ్న ప్రదర్శనలతో హైందవ ధర్మ పవిత్రతను దిగజార్చరాదు. అలాంటి విపరీత ధోరణులు మన సంప్రదాయాలను, మన సంస్కృతిని ఇతర మతాల ముందు చిన్నబుచ్చేలా చేస్తాయి. వినాయక చవితి పండుగ ఆధ్యాత్మికతను మరింత చాటి చెప్పేలా ఉండాలి అని హితవుపలికారు. విఘ్నేశ్వరుడి ఆరాధనలోని మర్మాన్ని వివరిస్తూ , విఘ్నేశ్వరుడు అంటే ఆటంకాలను తొలగించేవాడు. ఆయన పూజ ప్రతి మనిషి జీవితాన్ని విజయ మార్గంలో నడిపించే శక్తిగా నిలుస్తుంది. అలాంటి ఆరాధనను అపహాస్యం చేసేలా కాకుండా ఆదర్శప్రాయంగా జరపడం మనందరి బాధ్యత. గణపతి పూజ కేవలం పండుగ మాత్రమే కాదు, సమాజానికి హిందూ ధర్మ పరిరక్షణ,, సమైక్యత, ఆధ్యాత్మికతను బోధించే మహోత్సవం అని తెలిపారు. ప్రపంచం మొత్తం భారతదేశ ఆచారాలు, సంప్రదాయాలు వైపు చూస్తున్నాయి. గౌరవిస్తున్నాయి. గణేష్ ఉత్సవాలు ఆ ఔన్నత్యాన్ని మరింతగా ప్రపంచానికి పరిచయం చేయాలి. హిందూ మత గౌరవాన్ని చాటి చెప్పే వేదికగా ఈ పండుగ నిలవాలి. మన పూజా పద్ధతులు, మన సంస్కృతి ఇతర మతాలకూ ఆదర్శంగా నిలిచేలా మనమే చూసుకోవాలి. గణనాథుడి ఉత్సవం మన సాంస్కృతిక వారసత్వం జాతీయ ఔన్నత్యం చాటిచెప్పే ఒక మహత్తరమైన ఆధ్యాత్మిక వేదిక కావాలి" అని చంద్రప్ప పిలుపునిచ్చారు. అలాగే, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బాల గంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను ప్రజల ఐక్యతకు సాధనంగా ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. వినాయక చవితి కేవలం హిందువుల పండుగ కాదు, దేశ సమైక్యతకు ప్రతీక. నేటి యువత కూడా ఈ పండుగను ఆధ్యాత్మికంగా, జాతీయ భావనతో జరుపుకుంటే దేశ ఔన్నత్యం మరింత ఇనుమడిస్తుంది అని అన్నారు. మన సంస్కృతి మన ఆచారాలే మన బలం. వినాయక చవితిని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరిపి, దేశ గౌరవాన్ని, భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తంగా చాటి చెప్పండి అని పిలుపునిచ్చారు.



## అశోక్ రాజుకు క్షత్రియుల అభినందనలు

**తిరుపతి మేజర్‌న్యూస్ :** సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కొండూరు అశోక్ రాజును క్షత్రియులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయన నియమితులయ్యారు. కొండూరు అశోక్ రాజును వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, సుకుమార్ రాజు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రాజు కోనేటి రవిరాజు, క్షత్రియ నాయకులు రామచంద్రరాజు, కే యం రాజు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వినాయక చవితి వ్రతకల్పం పూజా విధాన పుస్తకాన్ని ఆవిష్కరించి ఉచితంగా పంపిణీ చేశారు. అశోక్ రాజు మాట్లాడుతూ తన క్రమశిక్షణకు, తనలో ఉన్న హిందూ భావజాలాన్ని గుర్తించి కొత్తగా పార్టీలో చేరిన తనకు పెద్ద పదవిని అప్పగించి మరింత బాధ్యతను పెంచారన్నారు. యుగపురుషుడు, హ్యాట్రిక్ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సారధ్యంలో పార్టీ పటిష్టతకు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్, తన పదవికి కృషి చేసిన సీనియర్ బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను సన్మానించిన క్షత్రియ సోదరులకు అభినందనలతో వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



## పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**
**-టీడీపీ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం పాల్గొన్న**
**- మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు**
**-తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, చెంచుమును రత్నం**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా రేణిగుంట వై కన్వర్షన్ ఫంక్షన్ హాల్ లో టీడీపీ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్టీని మరింత బలోపేతం చేసి, తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెంచు మునిరత్నం పాల్గొన్నారు.. కొత్త కమిటీల రూపకల్పన, సమన్వయం, భవిష్యత్ కార్యక్రమాల అమలు విధానంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కార్యకర్తలు నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూపార్టీకి కష్ట కాలంలో నిలబడ్డ ప్రతి ఒక్కరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సముచిత స్థానం కల్పిస్తారని, అదేవిధంగా పదవులు పొందిన ప్రతి ఒక్కరూ తమ పదమని ఒక బాధ్యతగా నిర్వర్తించాలని, రానున్న ఎలక్షన్లలో అందరూ కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయాన్ని కృషి చేయాలని తెలిపారు.పార్టీని మరింత బలోపేతం చేసి, తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు తాగాలని నాయకులకు సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి సముచిత స్థానం లభిస్తుందని పదవులు కూడా కచ్చితంగా వస్తాయని భరోసా ఇచ్చారు.




## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణన్నాని కాపాడుదాం

- ట్రస్ట్ సీఈఓ సీతారాం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ సీఈఓ సీతారాం అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతికి హానీ కలిగించే ఖరీదైన రంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలు వినియోగించి పర్యావరణానికి హానీ చేయవద్దని హితవు పలికారు.మట్టిలో నీటిలో త్వరగతిన కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలు వినియోగించాలని,ఇతర పదార్థాలతో చేసిన విగ్రహాలకు ఉపయోగించి మన బావి తరాలకు ముప్పు తెచ్చుకోవడం మంచిది కాదని పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హితంగా జరిపి ప్రకృతిని కాపాడాలన్నారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ బాధ్యత ఈ విషయంపై శ్రద్ధ వహించి పర్యావరణ పరిరక్షణకు నడుము కట్టాలని పిలుపునిచ్చారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా ఆలయం వార్షికోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా





ఆలయంలో మంగళవారం 18వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో స్వామివారికి భూపాలి, కాగడ హారతి, అభిషేకము, యాగము, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి నామ సంకీర్తనతో భక్తాంజనేయ స్వామి భజన మండలి ఓబుల రెడ్డి శిష్య బృందంచే నిర్వహించారు. ఆలయంలో నారాయణరావు ఆధ్వర్యంలో పుష్పాలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద దాదాపు 1000 మంది పైగా అన్నదాన కార్యక్రమాన్ని బెంగళూరుకు చెందిన మాధవరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం ధూప హారతి శేజ్‌హారతి నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు లతా బాలాజీ నాయుడు, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి , ఉపాధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, చిరంజీవి రెడ్డి గౌతమ్ రాజు ఘటికాచలం, ప్రధాన అర్చకులు రావూరి రవికుమార్ భక్తులు పాల్గొన్నారు.

## చవితి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

**పెల్లకూరు, మేజర్‌న్యూస్:** చవితి వేడుకలను పురస్కరిం చుకుని పార్వతి సుతుడైన



వినాయకుడిని పూజించేందుకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశారు. ఇప్పటికే మండలంలో ప్రతి చోట మండపాలను ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను ప్రతిష్టించేందుకు నిర్వాహకులు నిమగ్నమయ్యారు. ఆయా మండపాలకు ఇప్పటికే పూజలందుకోవడానికి గణనాథులు తరలివెళ్లారు. మండలంలోని చెంబేడు గ్రామంలో చవితి వేడుకలకు యువత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు చెంబేడు గ్రామ ప్రజలు సమాయాత్త మయ్యారు. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మట్టి గణనాథుని పూజిందాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామంటూ టీటీడీ యువనాయకులు ఎంపీపీ స్కూల్ చైర్మన్ వి.హరి, లోకేష్‌లు అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని 25 వార్డు లక్ష్మీపురం ఎంపీపీ స్కూల్‌లో మంగళవారం మట్టి గణపతి ప్రతిమలను అందరికీ అందజేశారు. మాట్లాడుతూ అందరూ మట్టిగణనాథులను పూజించి



చవితిని సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మట్టిగణపతిని పూజించండి అందరూ పర్యావరణాన్ని కాపాడకుందాం అంటూ అవగాహన కల్పిస్తూ ప్రతిమలు పంపిణీ చేశారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీపై అవగాహన

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త స్మార్ట్‌కార్డ్



పంపిణీపై వెదురుకుప్పం మండలంలోని డీలర్లకు వెదురుకుప్పం తహసిల్దారు బాబు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత రేషన్ కార్డులను తొలగించి కొత్త స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేయ నున్నట్లు తహసిల్దారు బాబు తెలిపారు. స్మార్ట్ కార్డుల పంపిణీ సమయంలో ప్రతి డీలర్ షాపుకు ఒక రెవెన్యూ సిబ్బందిని నియమించనున్నట్లు తెలియజేశారు. డీలర్లు స్మార్ట్ కార్డుల పంపిణీపై అవగాహనను పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో చౌక దుకాణపు డీలర్లు పాల్గొన్నారు.

## కబ్జా కోరల నుండి కోటి రూపాయల ప్రభుత్వ భూమి స్వాధీనం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మినీ బైపాస్ రోడ్ లో110/1 సర్వే నెంబర్ లో కోట్ల రూపాయలు విలువైన వంక పరంబోకు చెందిన భూమిని కొంతమంది కబ్జాదారులు జెసిపితో చదును చేస్తున్నారని ఎంఆర్ఓ రాము దృష్టికి రావడంతో తమ సిబ్బందికి తెలిపి అక్కడ సర్వేచేసి కందకాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.



# రేషన్ స్మార్ట్ కార్డుల కోసం మండుటెండలో పడికాపులు

### నిన్న అట్టహాసంగా ప్రారంభించిన తెలుగు తమ్ముళ్లు నేడు మొఖం చాటేశారని తీవ్ర విమర్శలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టింది. స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసే విషయంలో లబ్ధిదారులకు గందరగోళానికి దారితీసింది. మంగళవారం రేణిగుంట పంచాయతీ ఆవరణలో గ్రామ సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా ఈ కార్డులు పంపిణీలో లబ్ధిదారులు మండుటెండలో తీవ్రఇబ్బందులకు గురవుతూన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల ఉన్నత అధికారులు,రెవిన్యూ అధికారులు లబ్ధిదారులకు ఇంటికి నేరుగా అందించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టణంలోని కొందరు సచివాలయం సిబ్బంది లబ్ధిదారులను పంచాయతీ కార్యాలయానికి రావాలని పిలుపు ఇవ్వడంతో గందరగోళానికి గురై పంపిణీ చేసిన గ్రామ సచివాలయ సిబ్బంది. ఒకానొక దశలో తీవ్ర వాగ్వాదానికి లోనైనా ప్రజలు మండల రెవెన్యూ అధికారికి సమాచారం అందించడంతో మండల తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలతో సిబ్బంది ఇంటింటికి కార్యక్రమం చేపట్టారు.

**ఉద్యోగులు ఒకరిపై ఒకరు విమర్శలు...** కార్డులు పంపిణీ విషయంలో తమకు ఏమి తెలియదు అంటూ బదిలీపై నూతనంగా వచ్చిన సచ్చివాలయ సిబ్బంది మేము, ముందు నుండి క్షేత్రస్థాయిలో ఉన్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా మాపై పని భారం పెట్టడం ఏంటని విమర్శిస్తున్నారు.

**ఆగ్రహం వ్యక్తం చేసిన లబ్ధిదారులు....** ప్రభుత్వ ఏర్పాటు చేసిన కార్డులు పంపిణీ విషయంలో తెలుగు తమ్ముళ్లు లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి అందజేస్తామని చెప్పి నేడు కార్డులు పంపిణీ చేసే సమయానికి చాటేశారని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడు పంచాయతీ కార్యాలయం వద్ద, షాపులో వద్ద తీసుకోవాలని చెప్పడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు.

## కన్యాకుమారి చిత్రాన్ని ఆదరించండి

### జనసేన నాయకుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** నేడు వినాయక చవితిని పురస్కరించు



కుని విడుదల అవుతున్న కన్యాకుమారి చిత్రాన్ని ప్రజలందరూ వీక్షించి ఆదరించాలని జనసేన నాయకుడు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మధు శాలిని సమర్పించు సృజన్ దర్శకత్వంలో చింతా సతీష్ రెడ్డి నిర్మాతగా, శ్రీచరణ్, గీతాసైని హీరో హీరోయిన్లుగా రూపొందించిన చిత్రం ఈ కన్యాకుమారి అన్నారు. చిన్న చిన్న నిర్మాతలు, దర్శకులను ప్రోత్సహించడంలో భాగంగా తిరుపతిలో ఈ చిత్రం గురించి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో ప్రేమ, కామెడీ డ్రామా మిళితమై తెరకెక్కించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని వీక్షించి కొత్తగా సినీ రంగంలోకి అడుగెడుతున్న నిర్మాత దర్శకులను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం సినీ నటుడు చత్రపతి మాట్లాడుతూ మంచి కథ కొత్త హీరో హీరోయిన్లు ఈ చిత్రంలో బాగా నటించారని, ఈ చిత్రం సకుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నిర్మాత చింతా సతీష్ రెడ్డి చిన్నప్పటి నుంచి సినిమా పట్ల ఆసక్తితో సినీ రంగంలోకి రావడం జరిగిందని, ఈ క్రమంలో ఈ చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూడాలని కోరారు. సమావేశంలో సాంబోలు హరినాథ్, బెల్లంకొండ సురేష్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సోమయ్య, జగన్నాథం, ఆముదాల వెంకటేష్, శేషాద్రి పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం డి.యం. పురం చెందిన.లోకేశ్వరి ఉపాధ్యాయురాలి పుట్టినరోజు సందర్భంగా ఆమె భర్త జి.భీమారావు ఉపాధ్యాయులు, రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు, స్వీట్, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ కలుసుకోవడం జరిగింది.



# ఘనంగా మల్లికార్జున్ నాయుడు జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు 68వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్‌లో మంగళవారం తిరుపతి ఎస్‌విఎస్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఎంజీఎం గ్రూప్ తరుపున ఇప్పటికి 26సార్లు ఈ క్యాంపు నిర్వహించడం ఒక విశేషం. ఈ క్యాంపులో 150 మంది పాల్గొని విరివిగా రక్త దానం చేశారు. మంగళవారం రోజున రెడ్ క్రాస్ సంస్థ. ఎంజీఎం హాస్పిటల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎంజీఎం హాస్పిటల్స్‌కి వచ్చే ప్రతీ ఒక్కరికి డాక్టర్ కాన్సెల్టేషన్ సేవలు కూడా పూర్తి ఉచితంగా అందిస్తూ బిఎండి టెస్టు ఎముకలు పటుత్వ పరీక్షలు) దాదాపు 200 మందికి కూడా పూర్తి ఉచితంగా చేశారు. ఎంజీఎంగ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుకి తిరుపతి రక్షణ బ్లడ్ బ్యాంకు అధినేత మోహన్ రావు. పలువురు ప్రముఖులు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్. ఎంజీఎం గ్రూప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# నేడు వినాయక చవితి వేడుకలు

**ముస్తాబయిన వినాయక ఆలయాలు**
**భారీగా అమ్ముడైన వినాయక విగ్రహాలు**
**వర్షాలు పడడంతో నిమజ్జనానికి నీరు పుష్కలం**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకల సందడి మొదలైంది. ఆ మేరకు ప్రతి పట్టణంపల్లెలో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ-నిర్వాహకులు సన్నాహాలు ప్రారంభించారు. పండుగకు వారం రోజులు ముందే వినాయక చవితి వేడుకల నిర్వహణపై ఉత్సవ కమిటీ- నిర్వాహకులు, గ్రామ పెద్దలు చర్చించుకొన్నారు . ఈ వేడుకల సందర్భంగా ముఖ్యంగా వినాయక ప్రతిమలను నెలకొల్పడం ఆనవాయితీగా వస్తోంది. వాడవాడలా గణేష్ విగ్రహాలను కొలువుదీర్చేందుకు సన్నాహాలు సిద్ధమయ్యాయి. పట్టణ ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు సోమవారం తోనే సందడి మొదలైంది. ఆ మేరకు ప్రతి పట్టణంపల్లెలో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహ కులు సన్నాహాలు ప్రారంభించారు. హైందవులు ఏడాదికి ఒకమారు అత్యంత ఘనంగా జరుపుకునే వేడు కల్లో వినాయక చవితి పండుగ కూడా ఒకటి. ముఖ్యంగా ఈ వేడుకల్లో పండు గ మొదలుకొని పండు ముగిసేవరకు పాల్గొనడం విశేషం. ఈ వేడుకల సందర్భంగా ముఖ్యంగా వినాయక ప్రతిమలను నెలకొల్పడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి పల్లె, పట్టణములో వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ముఖ్యం ఏర్పాటు చేసిన మందిరంలో విగ్రహాలను నెలకొల్పి, మూడు, ఐదు రోజులు, తొమ్మిది రోజులు, 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జనానికి తీసుకెళ్లడంతో వేడుకలు ముగుస్తాయి. ఈ వేడుకలకు ఇతర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు స్వగ్రామాలకు తరలివస్తారు, దీంతో గ్రామాలలో సందడి నెలకొంటుంది. వినాయక చవితి పర్వదినం రోజున ప్రత్యేకంగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు భారీగా అమ్ముడైనాయి. సమీపంలోని మైదానంలో గణనాథులను అమ్మకాలు జరిగాయి ఇప్పటికే కొన్ని బొమ్మలను గ్రామ, పట్టణవాసులు కొనుగోలు చేశారు.
ఈ సంవత్సరం విగ్నేశ్వరుని బొమ్మలు ఎక్కువగా వచ్చాయి. వాడవాడలా గణేష్ విగ్రహాలను కొలువుదీర్చేందుకు సన్నాహాలు సిద్ధంచేసుకొన్నారు.

### వర్షాలు పడడంతో నిమజ్జనానికి నీరు పుష్కలం

గణేష్ నిమజ్జనానికి నీరు పుష్కలంగా ఉంది తిరుపతి జిల్లాల్లో గ్రామ, పట్టణ ప్రాంతాలలో సమీపంలో ఉన్న చెరువులు, కుంటలలో నీరు పుష్కలంగా ఉండడంతో నీటితో కళకళలా డుతున్నాయి. దీంతో గ్రామాలు, పట్టణాలు పరిధిలో చెక్ డ్యాములు నీటితో ఉండడంతో ఈ దఫా కూడా నిమజ్జనం వేడుకలకు సం బంధించి ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వినాయక చవితి వేడుకల్లో గణేష్ నిమజ్జనం ప్రత్యేకత చాటుతుంది. రంగులు చల్లుకోవడం నృత్య విన్యాసాలు డప్పు వైద్యాలు ఆకట్టుకుంటాయి. ఏడాది పొడవునా ఆపదలను తొలగించి సకల శుభాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు ప్రసాదించాలని, ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుల్లోకి కూడా చేరకుండా చూసాదని విఘ్నేశ్వరుని వేడుకుంటారు. ఆ మేరకు భక్తుల ఆకాంక్షలు నెరవేరాలని ఆశిద్దాం.

### మైనర్ బాలికపై అత్యాచారం కేసులో..
# ఇద్దరికి యావజ్జీవ శిక్ష

**బాధితురాలికి మూడు లక్షల నష్టపరిహారం..**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో చిత్తూరు జిల్లాకు చెందిన ఓకే వెంకటేష్ (34), రాజమోహన్ నాయక్ (34)లకు యావజ్జీవ జైలు శిక్ష వేస్తూ పోక్సో కోర్ట్ జడ్జి శంకర్రావు తీర్పు నిచ్చారు. అలాగే బొక్కే వెంకటేష్ 17,500, రాజమోహన్ 13,500 జరిమానా చెల్లించాల్సి ఉంది అని జడ్జి తీర్పులో పేర్కొన్నారు. అత్యాచారానికి గురైన మైనర్ బాలికకు మూడు లక్షల రూపాయల నష్టపరిహారాన్ని మంజూరు చేశారు. వివరాలలోకి వెళితే మదనపల్లి కు చెందిన 16 సంవత్సరాల మైనర్ బాలిక 2019 నవంబర్ 24వ తేదీన తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకొని అదే రోజు రాత్రి కాలినడకన తిరుచానూరుకు వెళ్ళుతున్నారు. తిరుచానూరు మండలం బ్రాహ్మణ పుట్టకు చెందిన వెంకటేష్ తన మోటార్ సైకిల్ లో అక్కడికి చేరుకున్నారు. మైనర్ బాలిక ద్విచక్ర వాహనంలో ఎక్కించుకొని తిరుచానూరు వద్ద దింపకుండా తిరుచానూరు దాటుకొని ముల్లపూడి గ్రామ సమీపంలోకి తీసుకెళ్లాడు. బైకులు పెట్రోల్ అయిపోయిందని మోటార్ సైకిల్ నిలిపివేసి వెంకటేశు, రాజమోహన్ నాయక్ లు ఇద్దరు మైనర్ బాలికను అత్యాచారం చేశారు. బాధితురాలు నిందితుల నుంచి తప్పించుకొని కేకలు వేస్తూ రోడ్డు వైపుకు రాగా కొంతమంది అటువైపు వస్తూ తనను నిలిపి ఏం జరిగిందని విచారించడం చూసి నిందితులు తప్పించుకున్నారు. మైనర్ బాలిక తన తల్లి సహాయముతో తిరుచానూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు. చిత్తూరు ఫోక్సో కోర్టు కేసును విచారించి ఇద్దరు ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితులిద్దరికీ జీవితకాలమంతా శిక్షా అనుభవించేలా తీర్పునిచ్చారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోహనకుమారి ప్రాసిక్యూషన్ తరపున కేసును వాదించారు. కోర్టు లైసెన్ ఆఫీసర్ గిరీష్ సాక్షులను కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా ప్రతిభ కనబరిచిన స్పెషల్ పి పి, లైసెన్ ఆఫీసర్లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

### స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన
## కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం తొండవాడ లింగాల గుంట ఎస్టీ కాలనీలో నివసిస్తున్న భూదేవమ్మ, నారాయణమ్మ, గంగాదేవి ఇతర త్రా కాలనీవాసులకు జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ తో కలిసి మంగళవారం స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాలనీవాసులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయనితెలిపారు. స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తూ అక్కడున్న కాలనీవాసులకు పెన్షన్, రేషను సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** డిగ్రీ ప్రవేశాలపై అయోమయం సృష్టించిన ఉన్నత విద్యామండలి మరో మారు దరఖాస్తులకు వచ్చేనెల ఒకటోతేదీ వరకు గడువు పొడిగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని 122 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఇప్పటి వరకు 50శాతం సైతం దరఖాస్తులు రాకపోవడంతో మరో మారు దరఖాస్తులు తేదీని పొడిగించింది. తిరుపతిలోని టీటీడీ కళాశాలల్లో మాత్రమే 80శాతంకు పైగా ధరఖాస్తులు రాగా జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 20శాతం సైతం దరఖాస్తులు అందలేదని ప్రిన్సిపాల్స్ వాపోతున్నారు. దీంతో మరో మారు దరఖాస్తుల గడువు పెంచాలని కళాశాల యాజమాన్యాలు సూచించడంతో ఉన్నత విద్యామండలి తలొగ్గి గడువును పెంచింది.

# టీటీడీకి స్కానర్ విరాళం



**తిరుపతిబ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి రీజనల్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు టిటిడికి రూ.61.72 లక్షల విలువ గల స్మిత్ డిటెక్షన్ హై స్కాన్ విరాళంగా అందించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో మంగళవారం ఐఓబి డైరెక్టర్ చంద్రారెడ్డి, రీజనల్ మేనేజర్ సంజయ్ కుమార్ రూ. 61.72 లక్షల మంజూరు కాపీని టీటీడీ ఈవో జె.శ్యామల రావుకు అందించారు. తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలో గల ఉగ్రహాణం నుండి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీలో వినియోగించే ముడి సరుకులను శ్రీవారి పోటుకు పంపించే ముందు తనిఖీ చేసేందుకు ఈ స్కానర్ ను వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఐఓబి మేనేజర్ మహేష్ బాబు, మార్కెటింగ్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### అక్షర పురుషోత్తమ మందిరంలో అబుదాబి స్వాములు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** జాతీయ సంస్కృత వర్సిటీలో అబుదాబికి చెందిన అక్షర పురుషోత్తమ మందిర ప్రముఖులు బ్రహ్మ బిహారీ దాస్ స్వామితో పాటు 60మంది సాధువులు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బ్రహ్మ బిహారి దాస్ స్వామి మాట్లాడుతూ భారత దేశంలో సంస్కృత విశ్వవిద్యాలయం అద్భుతంగా ఉందని కొనియాడారు. సంస్కృతంతో పాటు అక్షర పురుషోత్తమ దర్శనాన్ని కల్పించిన వర్సిటీ అధికారులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కడియం వెంకటనారాయణ, డీన్ దక్షిణమూర్తి శర్మ, రజినీకాంత్ శుక్లా, ఆర్వీ శేషు కుమార్, ఉత్కల పీఠం డైరెక్టర్ జ్ఞాన రంజన పండా పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

**తిరుపతి జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్** విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి అంతరాయాలు లేకుండా, నాణ్యమైన విద్యుత్‌ను అందించేం దుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు తెలియజేశారు. నాయుడుపేటలోని డివిజనల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ అందించేందుకు అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టే విధంగా విద్యుత్ శాఖ సిబ్బందికి సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. రూరల్ ప్రాంతాల్లో కూడా త్రీఫేస్ సరఫరా అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. అదే విధంగా పిఎం సూర్యగ్రహను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యుత్ ప్రమాగాల నివారణలో లబ్ధిదారులు భాగస్వాములు కావాలని నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయుడుపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వై శ్రీనివాసులు, ఏడీలు కె వి వరప్రసాద్ రెడ్డి , ఆర్ .శేఖర్, శ్రీనివాసులు ఏఈ లు శివశంకర్, హరికృష్ణ ,అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు కృషితో కుప్పంకు కృష్ణమ్మ పరుగులు

## టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్ న్యూస్** రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశాబ్దాలనాటి కల సాకారమయింది.హంద్రీ నీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం బ్రాంచి కాలువకు కృష్ణానదీ జలాలు కుప్పం నియోజకవర్గంలోకి అడుగుపెట్టాయి.నలుగురు ముఖ్యమంత్రుల వల్ల కాని పనిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి చేశారు అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.1987 లో అన్న ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్ట్ కు శ్రీకారం చుడితే నేడు సీఎం చంద్రబాబు సారథ్యంలో పూర్తయింది. భగీరథుడిలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 14 నెలల కాలంలోనే హంద్రీ నీవా కాలువలను ఆదునికీకరించి 730 కి. మీ. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కృష్ణా జలాలను పారించి, రైతాంగానికి సాగునీరు అందించి భరోసా కల్పించారు. 2014-19 మధ్య కాలంలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు చంద్రబాబు ప్రభుత్వం రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేసింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రూ.3,870 కోట్లు విడుదల చేసి ఫేజ్1, ఫేజ్ 2 కాలువ లైనింగ్ పనులను స్వయంగా సీఎం చంద్రబాబు ప్రారంభించి... అధికారులకు డెడ్ లైన్ విధించి మరీ పనులను పూర్తి చేయించారు.2023 జనవరిలో నిర్వహించిన యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ కుప్పం ప్రజలకు హామీ ఇచ్చి నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమ చరిత్రలో నిలిచిపోయే నాయకుడిలా చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు.జూలై 17న మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద నుంచి హంద్రీనీవాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిని విడుదల చేశారు. సరిగ్గా 40 రోజుల్లో కుప్పం కు సాగునీరు అందించి అక్కడ పమరసముద్రం వద్ద జలహారతి ఇవ్వనున్నారు.వరదలు వస్తే శ్రీశైలం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడమే తప్పు... సీమ ప్రజలకు సాగునీరు అందించాలని గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి ఆలోచించలేదు. సరిగ్గా ఎన్నికలకు మూడు నెలల ముందు 2024 ఫిబ్రవరి 27న కుప్పం నియోజక వర్గం రాజుపేట వద్ద చిన్న ఇనుప గేటును ఎత్తిన జగన్ రెడ్డి అపరభగీరథుడిలా బిల్డప్ ఇచ్చారు. ఉదయం గేట్ ఎత్తితే... సాయంత్రానికి నీళ్లు మొత్తం ఖాళీ అయ్యాయి... అద్దెకు తెచ్చిన ఆ గేటును కాంట్రాక్ట్ సంస్థ వాళ్లు ఎత్తుకెళ్లిపోయారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి రాయలసీమ ప్రజలకు ఉపయోగపడే హంద్రీనీవా కోసం ఐదేళ్ల పాలనలో చేసింది శూన్యం. సొంత కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి దోచుకోవడమే తప్పు... రైతులకు సాగునీరు అందించాలన్న ఆలోచన జగన్ చేయలేదు.2019%-%24లో జగన్ రెడ్డి హంద్రీనీవా కోసం రూ.515.78 కోట్లు మాత్రమే ఖర్చు చేసి కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు.2014 19 మధ్య కాలంలో రూ.12 వేల కోట్లు రాయలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేసింది.2019 - 24 మధ్య కాలంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఐదేళ్ల బడ్జెట్ రూ.12 లక్షల కోట్లలో రూ.2 వేల కోట్లు ఖర్చు చేయడానికి కూడా జగన్ రెడ్డికి మనసు రాలేదు.కరువు తాండవించే ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించలేక రాయలసీమ ద్రోహిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు.ఫేస్-1 కాలువ విస్తరణతో కాలువ ప్రవాహ సామర్థ్యం 2,200 క్యూసెక్కుల నుంచి 3,850 క్యూసెక్కులకు పెంరిగింది. దీనితో 1,600 క్యూసెక్కుల అదనపు నీరు రాయలసీమ ప్రాంతానికి అందుతోంది,14 నెలల కూటమి పాలనలో ఫేజ్ 1లో 118,000 ఎకరాలకు, ఫేజ్ 2 లో 404,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నవ్యాంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పట్టుదలతో హంద్రీనీవా పనులు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు... నేడు మరోసారి ముఖ్యమంత్రి అయ్యాకే నీటిని విడుదల చేస్తున్నారు అని అన్నారు.

# మోసపూరితంగా 40 వేలు డ్రా చేసిన ఏటీఎం దొంగ అరెస్ట్



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మోసపూరితంగా వ్యవహరించి వేరే అకౌంట్ నుంచి 40 వేల రూపాయలు డ్రా చేసిన కేసుకు సంబంధించి ఏటీఎం నగదు దొంగ మునిసుబ్రహ్మణ్యం (40)ను అరెస్ట్ చేశారు.పుత్తూరు డి.ఎస్.పి రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కేసును పోలీసులు ఛేదించారు.ఇందుకు సంబంధించి సోమవారం మీడియా ముందు ఏటీఎం నగదు దొంగను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి మాట్లాడుతూ కన్నవరం గ్రామానికి చెందిన రవి ఈనెల 18వ తారీఖున సత్యవేడు స్టేట్ బ్యాంక్ ఎటిఎం వద్దకు వెళ్లారు.అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి సహాయం చేస్తానంటూ రవి వద్ద ఉన్న ఏటీఎం కార్డును తీసుకొని నగదు డ్రా చేసి ఇస్తూ ఏటీఎం కార్డులను మార్చి ఇవ్వడం జరిగిందన్నారు. అసలైన ఏటీఎం కార్డును గుర్తు తెలియని వ్యక్తి తీసుకొని పాత ఏటీఎం కార్డు రవికి ఇవ్వడంతో ఇది గమనించగానే వెళ్ళిపోయారు. అయితే అప్పటికప్పుడే ముని సుబ్రహ్మణ్యం చిత్తూరుకు వెళ్లి అక్కడ కెనర బ్యాంకు ఎటిఎం 40 వేల రూపాయలను డ్రా చేసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో తన అవసరాలు కోసం రవి ఏటీఎం వద్దకు వెళ్ళగానే నకిలీ కార్డుగా తేలింది.దీంతో బాధితుడు రవి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు.అనంతరం డిఎస్పి రవికుమార్ సూచనలతో సీఐ మురళి నాయుడు కేసు దర్యాప్తుపై ప మూడు పోలీసు బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.చిత్తూరులో నగదు డ్రా చేసిన ఫోన్ మెసేజ్ ఆధారం చేసుకుని ఏటీఎంలోని సీసీ ఫుటేజ్తో ఏర్పేడు మండలం కందాడ గ్రామానికి చెందిన నిందితుడు మునిసుబ్రహ్మణ్యంను పగడ్బందీగ వల పన్ని అరెస్ట్ చేశారు.ఏటీఎం మిషన్ల వద్ద అనుమానితులు ఎవరైనా ఉంటే సమాచారం అందించాలన్నారు.నిందితుడు బిటెక్ వరకు చదువుకున్న విద్యావంతుడు గా గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్ నాయుడు,పోలీస్ కానిస్టేబుల్ ప్రతాప్, హరి, హనుమంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరుగుళం హైస్కూల్ ను సందర్శించిన 'డానియేలి' చైర్మన్

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** శ్రీసిటీలోని స్టీల్ ఉపకరణాల తయారీ పరిశ్రమ డానియేలి చైర్మన్ మారేస్సి డానియేలి అన్నా మంగళవారం ఇరుగుళం జెడ్‌పి హైస్కూల్‌ను సందర్శించారు. తన శ్రీసిటీ పర్యటనలో భాగంగా ఆమె ఇక్కడకు విచ్చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో స్కూల్లో తమ కంపెనీ చేపట్టిన కార్పొరేట్ సామాజిక భాద్యత (సిఎస్ఆర్) పనులను పరిశీలించారు. తాము కల్పించిన వివిధ సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. 2015, 2020 మధ్య డానియేలి కంపెనీ సిఎస్ఆర్ కార్యక్రమాలలో ఇరుగుళం జెడ్‌పి హైస్కూల్ కు సుమారు 60 లక్షలు వెచ్చించింది. ఇందులో తరగతి గదుల నిర్మాణం, పాఠశాల భవనాల మరమత్తులు, ఫర్నిచర్ ఏర్పాటు, సబ్‌మెర్సిబుల్ మోటారుతో సహా బోర్‌వెల్ ఏర్పాటు, %=నా% ప్లాంట్ ఏర్పాటు మరియు ఇరుగులం ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల మరమ్మత్తులు ఉన్నాయి.పర్యటనకు విచ్చేసిన మారేస్సి డానియేలి అన్నాకు శ్రీసిటీ డైరెక్టర్ (%జూ=%) నిరీషా సన్నారెడ్డి, ఇరుగుళం జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చినబాబు సాదర స్వాగతం పలికారు. ఆమెతో పాటు డానియేలి ఇండియా ఉన్నతాధికారులు %జఖీూ (నాు%) అంబ్రోసినో డొమెనికో, సీఓఓ శ్రీనివాస్ రావు, సీఎఫ్ఓ రాజేష్ హిసారియా కుమార్ హెచ్ఆర్ సైమన్ సైజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కార్డులతో రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



**సత్యవేడు మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీకి శ్రీకారం చుట్టిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ సరుకులు పంపిణీలో పారదర్శకత ఉంటుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సుడిగాలి పర్యటన చేసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కెవిబి పురం మండల కేంద్రాలకు ఎమ్మెల్యే చేరుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి ప్రజల నుండి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరుకులు పొందిన, పొందని వారి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ గా కనిపించేలా క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న లోపాలను సరిదిద్దేందుకు ఈ స్మార్ట్ కార్డులు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆయా మండలాలకు చెందిన తహశీల్దారులు, ఎంపీడీఓలు, ఇతరశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి చైర్మన్ పరిశీలనలో బత్తిన మధుబాబు



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్** రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నియమిస్తున్న నామినేటెడ్ పదవుల్లో భాగంగా.. తిరుపతి తాతయ్య గుంట ఆలయ చైర్మన్ పదవిని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు పేరును పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వాస్తవానికి బత్తిన మధుబాబు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కావచ్చు అంతకు ముందు నుంచే కావచ్చు.. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి అంతేకాకుండా తిరుపతి నియోజకవర్గంలో ఎక్కడ పార్టీ కార్యక్రమం నిర్వహించినా..తన సొంత నిధులతో పార్టీ కార్యకర్తలు నాయకులకు భోజన ఏర్పాట్లు చూస్తున్నారు. గతంలో కేరళ రాష్ట్రం వయనాడు వరదలు వచ్చినప్పుడు కూడా తిరుపతి నుంచి తన సొంత మనుషు లను తీసుకెళ్లి,తన డబ్బులతో వంటలు వండి అక్కడి ప్రజలకు ఆహా రం అందజేయడం జరిగింది.అలాగే టీటీడీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రెండు నెలలకు పైగా చేసిన నిరసన కార్యక్రమంలో సైతం వేలాదిమంది కార్మికులకు భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది.ఇలాంటి సేవాగుణం ఉన్న వ్యక్తికి నిజంగా గంగమ్మ ఆలయ చైర్మన్ పదవి ఇవ్వడం సముచితంగా ఉంటుంది. వాస్తవానికి గత 25 ఏళ్లుగా బలిజ సామాజిక వర్గానికి చైర్మన్ పదవి అవకాశం రాలేదు.కావున ప్రస్తుతం మంచి సేవాగుణం,పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్నటువంటి బత్తిన మధుబాబుకు గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని ఇస్తే న్యాయంగా ఉంటుందని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.

## సీజ్ చేసిన వాహనాల వేలం

**పలమనేరు మేజర్ న్యూస్** మోటార్ వాహనాల తనిఖీ అధికారి వారి కార్యాలయం నందు సెప్టెంబర్ 4- 9 -25 నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వివిధ వాహనాలను నిర్బంధించి పోలీస్ స్టేషన్, ఆర్టీసీ బస్సు స్టాండ్, ఎందు ఉంచడం అయినది. వీటి యజమానులు సకాలంలో అపరాధ రుసుమును చెల్లించ నందు వలన ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం వేయుటకు నిర్ణయించడం అయినది. వేలంలో పాల్గొన్న దలచిన వారు కార్యాలయంలో పనివేళల యందు వాహనాలను వేలంలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు5.000 రూపాయలు తిరిగి ఇవ్వబడునట్టి డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని ఎంవి ఐ మధుసూదనరావు తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజించండి.. ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరులో ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి పురస్కరించుకొని ప్రజలు పర్యావరణ హితమైన.. ప్రకృతికి దగ్గరైన మట్టితో చేసిన వినాయక స్వామి వారి విగ్రహాలను పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, హానికర రంగులతో కూడిన విగ్రహాలను పూజకు వినియోగించవద్దని, వీటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా జలచరాలతో పాటు, పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా మట్టి విగ్రహాలను భక్తితో పూజించాలని కోరారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు వినాయక చవితి పండుగను వినాయకులతో పూజించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక పండగను మట్టి విగ్రహాలతో పూజించి పర్యావరణం కాపాడాలని కోరారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి, సాంప్రదాయానికి అనుగుణంగా మట్టి గణపతిని పూజించడంతో పాటు తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని జిల్లా రిటైర్డ్ జడ్జి రాజీవ్ తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొత్త వీధిలోని సంఘ కార్యాలయం వద్ద మంగళవారం ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అందరికీ మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు భావితరాలకు స్ఫూర్తినిస్తాయని, ఇందుకు తమలాంటి వారిని భాగస్వాములు చేయడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు, కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి హేమచంద్రకుమార్, సభ్యులు సురేష్, సుకుమార్, లత, సుష్మ శేఖర్, సందీప్, రామమూర్తి పాల్గొన్నారు.

## హామీ మేరకు డీఎస్సీ విడుదల చేసాం..జిల్లా టిడిపి నాయకులు



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** ఎన్నికల మునుపు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు డీఎస్సీ విడుదలపై తొలి సంతకం చేశారని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని సమర్థవంతంగా నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగినదని, తమ ప్రభుత్వంలో పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించి ఎస్సీ,ఎస్టీ, బీసీ ఈడబ్ల్యుసి, దివ్యాంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలిచినదని,మెగా డీఎస్సీ ని ఆపడానికి వైసిపి పార్టీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 24 కేసులు వేయించారని, అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి దక్కిందనిఅయన నాయకత్వంలో యువత కల నిజమైనదని,2014-2019 మధ్య రెండు డీఎస్సీ లు నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన టిడిపి ప్రభుత్వం. నారా చంద్రబాబునాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డిఎస్సీలు నిర్వహించి ఒక లక్ష 80,208 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదని, జిల్లా లో 90 మంది ఎస్టి సామాజిక వర్గం యువతకు కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించడం జరిగినదని, వైసిపి ప్రభుత్వం పరిపాలనలో గౌరవ ప్రధమైన వృత్తిలో ఉన్న గురువులను మద్యం దుకాణాల ముందు కాపలా పనులు చేయించారని, నాడు నేడు మధ్యాహ్నం పథకాల పనుల బాధ్యతను అప్పగించి ఫోటోలు టీసి యాప్ లో అప్లోడ్ చేసే విధానం ద్వారా ఉపాధ్యాయులను అత్యంత మానసిక క్షోభకు గురిచేసారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి జయ చంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో అంతర్జాతీయ స్థాయి లేపాక్షి షోరూమ్ ఏర్పాటు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతికి దేశ విదేశాల నుంచి భక్తులు యాత్రికులు సందర్శిస్తుంటారని వారి దృష్టిలో ఉంచుకొని తిరుపతిలో ఒక అంతర్జాతీయ స్థాయిలో లేపాక్షి షోరూమ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. తిరుపతిలో మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తిరుమలలోని లేపాక్షి ఎంపోరియంను ఆధునీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అలాగే విజయవాడ విశాఖ పట్నంలలో అంతర్జాతీయ స్థాయి లేపాక్షి షోరూమ్ లను ఏర్పాటు చేస్తే సమస్త మరింత ఆర్థికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బిఫోర్ కాన్సెప్ట్‌లో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో లేపాక్షి సంస్థను అభివృద్ధి చేసేందుకు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించినట్లు మంత్రికి వివరించారు.



## సెప్టెంబర్ 7న తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

**తిరుమల, మేజర్‌న్యూస్:** చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారు జామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సుమారు 12గం పాటు మూసివేయనున్నారు. సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై సెప్టెంబర్ 8న సోమవారం వేకువ జామున 1.31 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబర్ 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించనున్నారు. కాగా ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం భక్తులకు పునః ప్రారంభవుతుంది.

**సెప్టెంబర్ 7న ఆర్జిత సేవలు రద్దు...** చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

**7న అన్నప్రసాద వితరణ కేంద్రాలు మూత...** చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి తిరుమలలో అన్నప్రసాదాల వితరణ వుండదు. తిరిగి సెప్టెంబర్ 8వ తేది ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపిణీ పున: ప్రారంభమవుతుంది. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, ఎస్వీ ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి విశ్రాంతి భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, పీఏసీ-2లలో అన్నప్రసాదాల వితరణ ఉండదు. భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా టీటీడీ అన్నప్రసాదం విభాగం ఆధ్వర్యంలో 30వేల పులిహోర ప్యాకెట్లను సెప్టెంబర్ 7 సాయంత్రం 4.30 గంటల నుండి పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వైభవోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ-1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లు, శ్రీవారి సేవా సదన్ వద్ద భక్తులకు అన్నప్రసాదం ప్యాకెట్లను అందిస్తారు. భక్తులు ఈ విషయాలను గమనించి తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించు కోవాల్సిందిగా కోరడమైనది.

## ఘనంగా ముందస్తు వినాయక చవితి సంబరాలు

**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్‌న్యూస్:** బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కరెస్పాండెంట్ విద్యా ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ప్రిన్సిపాల్ మేరీ ఆధ్వర్యంలో ముందస్తుగా వినాయక చవితి సంబరాలు ను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థిని,విద్యార్థులు భక్తి శ్రద్ధలతో వినాయకుని పూజామహోత్సవములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, విఘ్నాలు తొలగిపోవాలని మరియు విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించడం పరిపాటిగా ఉందని, వినాయక చవితి రోజున ప్రత్యేక పూజలు, నైవేద్యాలు, మరియు గణపతి కథ చదివే సంప్రదాయం ఉందని అందులో భాగంగానే విద్యార్థులకు గణపతి కథను చెప్పడం జరిగిందని తెలిపారు. విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మూడు రోజులు గణపతి పూజలు అందుకొనున్నారని, మూడవ రోజు నిమ్మర్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణిని సన్మానించిన నాయుడుపేట వైసీపీ నేతలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాకాణి పూజితలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ నేతలు ఘనంగా సన్మానించారు. ఇటీవల కాకాణి పలు కేసుల్లో అరెస్టై నెల్లూరు జిల్లా జైలు నుండి విడుదలైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం మాజీఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న జిల్లా వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కాకాణి పూజితలకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పోలీసులను దుర్భాష లాడిన శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పై వేదాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎన్డీసీసీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, పెళ్ళకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, సూళ్లూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, ఓజిలి వైసిపి మండల అధ్యక్షులు పొదర్తి హరినాథ్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ కావేరిపాకం అశోక్ కుమార్, వైసీపీ నాయకులు జెట్టి వేణుయాదవ్, మునస్వామి నాయుడు, ముత్యాల రెడ్డి, పేర్నాటి రాహుల్ పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### - ఎస్పీ మణికంఠ చందోలు....



**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీసు కుటుంబాలకు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ..."విఘ్నేశ్వరుడి కృపతో ప్రజల జీవితాల్లోని అన్ని విఘ్నాలు తొలగిపోవాలని, విజయాలు, సంతోషాలు సమృద్ధిగా చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. భారతీయ సంస్కృతిలో ఈ పండుగ సామరస్యానికి, ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. వినాయకుడు అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆనందం కలిగించాలని కోరుకుంటున్నాను" అన్నారు. అలాగే గణేష్ నిమజ్జనం కార్యక్రమాలను ప్రజలు శాంతియుతంగా, నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. పర్యావరణ హితమైన మట్టి గణపతులను ప్రతిష్టించి, భక్తి భావంతో పండుగను జరుపుకోవాలని ప్రజలను కోరారు. చివరగా జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ విజయవంతమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు.

**చిత్తూరు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు :అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు...**



**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా ప్రజలకు అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు పండుగ సందర్భంగా సమగ్ర శాంతి భద్రతా చర్యలు చేపట్టామన్నారు. విగ్రహాల వద్ద ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ప్రజల సహకారంతో పండుగను శాంతియుతంగా నిర్వహిద్దామన్నారు.

## ఘనంగా మహిళ డిగ్రీ కళాశాలలో చవితి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో వినాయక చవితి వేడుకలు మంగళవారం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ హాజరై పిండితో తయారు చేసిన విగ్రహానికి అధ్యాపకులు విద్యార్థులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పూజలో సమర్పించే 21 రకాల పత్రాలు మాచిపత్రి, మొలక, మారేడు, గరిక, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, తులసి, మామిడి, గన్నేరు, శంఖపుష్పం, దానిమ్మ, దేవదారు, దవనం, మరువం, వావిలి, జాజిమల్లి, కామంచి, జమ్మి, రావి, తెల్లమద్ది, జిల్లేడు వంటి, వాటికున్న ఔషధ గుణాలను తెలియజేశారు. పిండితో పప్పు దినుసులతో తయారు చేసిన వినాయక ప్రతిమల విశిష్టతను తెలిపారు. పర్యావరణహిత వినాయకుని వాడటం వలన వాయు, భూ, జల కాలుష్యాన్ని నివారించవచ్చునని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. బి జ్యోతి, డా. కె సుజాత, జ్ఞాన ప్రసూన, డా. భద్రమణి, డా. విద్యుల్లత, డా. సి భువనేశ్వరి దేవి, డా. ఉమారాణి, డా. ఉమాదేవి, సూపరిండెంట్ శాంతి, డా.వై సునీత, డా. వై శిరీష, డా. వసుధ, డా. కె శిరీష, సాయి కుమారి, డా. దివ్యవాణి, డా. బి భారతి, డా. కృష్ణవేణి, డా. పద్మిని, డా. లక్ష్మీ సంధ్య, డా. శ్రీలత, డీకే భావన, డా. జయశ్రీ, డా. కస్తూరి, డా. శోభ, డా. ప్రవీణ, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు సత్తా చాటాలి : కలెక్టర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులందరూ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభతో క్రీడ సత్తాను చాటాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు ఎస్.వి.ఆర్ట్స్ కళాశాల లోని, శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియంలో మంగళవారం ముగింపు వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ఛాలెంజ్ గా తీసుకుని తిరుపతిలో ఈ నెల 24 నుంచి 26 వరకు మూడు రోజులు పాటు రాష్ట్రస్థాయి పోటీలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు ఒలంపిక్, కామన్వెల్త్ నేషనల్ గేమ్స్ లలో పాల్గొని దేశం గర్వించేలా పథకాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు. అందుకు తగ్గ విధంగా క్రీడాకారులు శ్రమించి తగు ప్రణాళికలు రచించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని ప్రవేశపెట్టి క్రీడాకారులనుప్రోత్సహిస్తోందన్నారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాట్మెంటన్ బాస్కెట్బాల్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ,కోకో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించమన్నారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని అన్ని జోన్ల నుండి మంచి టాలెంట్ ఉన్న క్రీడాకారులు, క్రీడాకారిణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎస్వీ మహిళా యూనివర్సిటీలలో వసతిసౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంగా 10 క్రీడలలో గెలుపొందిన వివిధ జోన్లకు చెందిన క్రీడాకారులు, క్రీడాకారిణులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ వివిధ జోన్ల నుండి అమరావతి చాంపియన్షిప్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. జాతీయ క్రీడలలో పాల్గొని తమ సత్తా చాటాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. శాప్ డైరెక్టర్, క్రీడాకారిణి రజిని మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తొలిసారిగా అతి తక్కువ సమయంలో ఇలాంటి టోర్నమెంట్లను ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ సంతోష్,శాప్ అధికారి కోటేశ్వరరావు ,తిరుపతి జిల్లా డిఎస్డివో శశిధర్,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




## చిత్తూరు ఎమ్మెల్యే కి ఘన సన్మానం




**చిత్తూరు(అర్బన్),మేజర్ న్యూస్ :** చిత్తూరు నగర గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కి ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే ను సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రామభద్ర మాట్లాడుతూ,...హిందూ సాంప్రదాయాల పట్ల గౌరవం చూపుతున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో వినాయక చవితి సందర్భంగా గణపతి మండపాలు ఏర్పాటు చేయడానికి విద్యుత్, పోలీసులు, మున్సిపల్ శాఖల అనుమతులు తప్పనిసరి చేయడంతో పాటు అనేక ఆంక్షలు విధించారని గుర్తుచేశారు. ఈ కారణంగా హిందూ సాంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం చాలా కష్టంగా మారిందని తెలిపారు.కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం హిందూ మనోభావాలను గౌరవిస్తూ గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని ఆయన అన్నారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా, హిందువుల ఆధ్యాత్మిక భావాలకు ఇచ్చిన గౌరవానికి నిదర్శనమని వివరించారు. అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ.., ప్రభుత్వం ప్రతి ఒక్కరి ధార్మిక, సాంస్కృతిక భావాలను సమానంగా గౌరవిస్తుందని, సమాజంలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. హిందూ సాంప్రదాయ పండుగలు నిరాటంకంగా జరగడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోటపాల్యం వెంకటేష్, గొల్ల హరిప్రసాద్ చౌదరి, షణ్ముగం, సంతపేట మధుసూదన్, జయచంద్ర, జ్యోతి బాబు, హేమంత్ చౌదరి, రెడ్డి మస్తాన్, చైత్రేష్ రెడ్డి, రాజాబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ

**తవణంపల్లి మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, మట్టి వినాయకులనే పూజించాలని ఆయన పిలుపునిచ్చారు. అరగొండ ఉన్నత పాఠశాలలో తవణంపల్లి మండల తెలుగు యువత నాయకులు, కొండ్రాస్ కాలువ గ్రామానికి చెందిన దాత దొడ్ల సాయి స్వచ్ఛందంగా మట్టి వినాయకులను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. అదేవిధంగా విద్యార్థుల చదువుకు ఉపయోగపడే నోటుబుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, జ్యామెట్రీ బాక్సులు కూడా విరాళంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ...."నేటి బాలలే రేపటి పౌరులు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి, హైస్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు. మంచి మనసుతో విరాళం అందించిన దాత దొడ్ల సాయి, ఆయన తల్లిదండ్రులు దొడ్ల జయప్రకాశ్ నాయుడును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ సునీల్ కుమార్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అరగొండ రంజిత్ రెడ్డి, తవణంపల్లి అమరేంద్ర నాయుడు, మండల రైతు అధ్యక్షులు సతీష్, రాష్ట్ర తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ శరవణ కుమార్, దొడ్ల సురేష్ నాయుడు, సుకుమార్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్‌లు శ్రీనివాసులు, బెల్లం వెంకటేష్ ప్రసాద్, అరగొండ రఘు, బూత్ కన్వీనర్ గాంధీ, క్లస్టర్ కో కన్వీనర్ కంప్యూటర్ శివ, అరగొండ నాని, సునీల్, తడకర జ్యోతి, మహేష్, తులసి తదితర పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తవణంపల్లి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**తవణంపల్లి మేజర్‌న్యూస్ :** తవణంపల్లి మండల ప్రజలకు ఎమ్మార్వో సుధాకర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను ప్రజలు ఆనందంగా, సంప్రదాయబద్ధంగా, సామాజిక సౌహార్ద వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. "విఘ్నాలను తొలగించి విజయాలు, శుభఫలితాలు అందించే వినాయకుడు ప్రతి ఇంటికీ సుభిక్షం నింపాలని నేను ఆకాంక్షిస్తున్నాను. ఈ పండుగ పర్యావరణహితంగా జరుపుకోవడం మనందరి బాధ్యత. అందుకే మట్టి వినాయక విగ్రహాలను పూజించి, నదులు,



చెరువులను రక్షించే విధంగా వినాయక విసర్జన జరపాలి. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణం అందించేందుకు ఇది మనందరి కర్తవ్యంగా భావించాలి" అని ఆయన పేర్కొన్నారు. పండుగ సందర్భంలో భద్రతా చర్యలు, ప్రజా సౌకర్యాలపై అధికారులు అప్రమత్తంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా, అందరికి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా పండుగను జరుపుకుందాం. సమాజంలో ఐక్యత, సౌహార్దం పెంపొందించడంలో ఇలాంటి పండుగలు ప్రధాన పాత్ర పోషిస్తాయి" అని ఎమ్మార్వో అన్నారు.